بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్ తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 4 సంచిక 32

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

08 ఆగష్టు 2019, 06 జుల్ హజ్ 1440, హి.ఖ, 08 జహూర్ 1398, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ

وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

کُنۡتُمۡ خَیۡرَ اُمَّۃٍ اُخۡرِجَتۡ لِلنَّاسِ تَاۡمُرُوۡنَ بِالۡمَعۡرُوۡفِ وَتَنۡہَوۡنَ عَنِ الۡمُنۡکَرِ وَتُؤۡمِنُوۡنَ بِاللّٰہِ ؕ

"ప్రజల శ్రేయస్సు కోసం సృష్టించబడిన మీరు ఒక గొప్ప సమాజీకులు. మంచిని చేయమని ఆదేశిస్తారు, చెడును రూపు మాపుతారు, అల్లాహ్‌ను విశ్వసిస్తారు. "

(ఆలే ఇమ్రాన్: 111)

**వివేకం విజ్ఞతల పెరుగుదల కోసం సత్పుర్షులుగా, నిష్టాపరులుగా మారుము. పవిత్ర విజ్ఞత దేవుని నుండి అనుగ్రహింప బడుతుంది. తన వెంట ఒక వెలుగును తెస్తుంది...... ఆకాశం నుండి తేజస్సు అవతరించింది. అది హృదయాలను ప్రకాశింప జేయాలని చూస్తుంది. దానిని స్వీకరించుటకు, దాని నుండి ప్రయోజనం పొందుటకు సిద్ధముగా ఉండగలరు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### వివేకం, విజ్ఞతల పెరుగుదకు సత్పుర్షులు, నిష్టాపరులుగా మారుము:

కొంత సమయం ఆలోచించుము, వాస్తవాన్ని గ్రహించుము. దేవుని కొరకు విజ్ఞతతో వ్యవహరించుము. వివేకం విజ్ఞతల పెరుగుదల కోసం సత్పుర్షులుగా, నిష్టాపరులుగా మారుము. పవిత్ర విజ్ఞత దేవుని నుండి అనుగ్రహింప బడుతుంది. తన వెంట ఒక వెలుగును తెస్తుంది. కాని ఆ వైవిధ్యం అర్హుల కోసం అన్వేషిస్తుంది. ఆ పవిత్ర పరంపర చట్టము కూడ ఈ ప్రాపంచిక శారీరక వ్యవస్థను వలే పోలి ఉండడంను మనం చూస్తూనే ఉంటాము. వర్షం ఆకాశం నుండే కురిసినను కొన్ని చోట్ల ఆ వర్షం వలన తోటలు విరబూస్తాయి, మరి కొన్ని చోట్ల ముల్ల చెట్లు మొలుస్తాయి. మరి కొన్ని వర్షపు నీరు సముద్రపు అడుగు వెళ్ళి ముత్యపు బింధువుగా మారుతుంది. ఒక కవి చెప్పినట్లుగా..

దర్ బాగ్ లాల రువైద్ - వ దర్ షూర బూమే ఖస్.

(అనగా : అది తోటలో పూలను పూయిస్తుంది, భూమిపై గడ్డి, తుంగను మొలకెత్తిస్తుంది.)

ఒకవేళ నేల సారవంతముగా లేనిచో దానికి వర్షం ఎలాంటి ప్రయోజనమును చేకూర్చదు. పైగా దానికి నష్టాన్ని, కష్టాన్ని చేకూర్చుతుంది. అందుకే ఆకాశం నుండి తేజస్సు అవతరించింది. అది హృదయాలను ప్రకాశింప జేయాలని చూస్తుంది. దానిని స్వీకరించుటకు, దాని నుండి ప్రయోజనం పొందుటకు సిద్ధముగా ఉండగలరు. అంతేగాని సారవంతము లేని నేలకు వర్షం ఎలాంటి ప్రయోజనం చేకూర్చనట్లు మీ హృదయాలను అది చెడగొట్టకుండ, వెలుగు ఉన్నప్పటికి మీరు కూడ అంధాకారంలో నడవకుండా, త్రుళ్ళిపడిపోయి లోతైన బావిలో పడి వినాశనం కాకుండా చూసుకోగలరు. అల్లాహ్ తాలా తల్లి కన్న ఎక్కువగా ప్రేమిస్తాడు. అతని ప్రాణులు నాశనమవడంను అతడు ఇష్టపడడు. అతడు కాంతి వంతమైన, మార్గదర్శకమైన మార్గములను మీ కొరకు సిద్ధముగా ఉంచాడు. కావున మీరు ఆయా మార్గాలపై నడుచుటకు అంతకర్మశుద్ధితో, విజ్ఞతతో వ్యవహరించుడు. ఏవిధముగానైతే నేలను దుక్కి దున్ని మొత్తగా చేయనంత వరకు విత్తానాలు విత్తడం జరుగదో ఆదే విధముగా ప్రయత్నాలు, ప్రార్థనల ద్వారా అంతకర్మశుద్ధి చేసుకోనంత వరకు పవిత్రమైన విజ్ఞత ఆకాశం నుండి అవతరించదు.

నేటి కాలంలో అల్లాహ్ తాలా ఎంతో అనుగ్రహించాడు. తన ధర్మము మరియు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు సహకరించుటకు ఎంతో పౌరుషంను ప్రదర్శిస్తూ మీతో సంభాషిస్తున్నట్టి మానవున్ని ఆ ఆకాశ తేజస్సు వైపు మిమ్ము ఆహ్వానించుటకు అవతరింప జేసెను. ఒకవేళ ప్రపంచములో ఈ అల్లరులు, అలజడులు లేకున్నచో, అతని ధర్మమును కనుమరుగు చేయుటకు ప్రయత్నించనిచో ఏ ఒక్కరి అవసరం లేకుండేది. కాని నేడు కుడి ఎడమల వైపు నుండే కాకుండా నలువైపుల నుండి ఇస్లాం ధర్మమమును నామరూపాలు లేకుండా చేయుటకు ఎన్నో విధాలుగా జాతులన్ని ప్రయత్నాలు చేయడాన్ని మీరే చూస్తున్నారు. ఇస్లాంకు వ్యతిరేకముగా ఆరు కోట్ల పుస్తకాలను రచించి, ప్రచురించి పంచిపెట్టినట్లు నాకు గుర్తున్నది. ఈ విషయాన్ని నేను బరాహీనే అహ్మదియ్యలో కూడ ప్రస్తావించాను. ఆశ్చర్యకరమైన విషయేమనగా భారతదేశంలో ఉన్న ముసల్మానుల సంఖ్య కూడ ఆరు కోట్లు, ఇస్లాంకు వ్యతిరేకముగా పంచి పెట్టిన పుస్తకాల సంఖ్య కూడ ఆరుకోట్లు. నేటి వరకు జరిగిన రచనలను వదిలి పెట్టినను మన వ్యతిరేకులు ఒక విధముగా తమ పుస్తకాలను ఒక్కొక్క దానిని ఒక్కొక్క ముస్లిం చేతికి అందించారు. ఈ సమయంలో కూడ ఒకవేళ అల్లాహ్ తాలా తన పౌరుషంను ప్రదర్శించకుండా మరియు ఇన్నా లహు ల హాఫిజీన్ (అల్ హజర్: 10) అనే అతని వాగ్దానం సత్యం కానిచో నిశ్చయముగా నేడు భూమండలంపై నుండి ఇస్లాం ధర్మం కనుమరుగై పోయేది. దాని ఆనవాళ్ళు కూడ కనిపించేవి కావు. కాని అలా జరుగలేదు, జరుగదు కూడ. దేవుని గోప్యమైన హస్తము అతని ధర్మమును కాపాడుతుంది. మేము ముసల్మానులము అని ప్రజలు చెప్పుకుంటూ చివరికి వివాహ బంధంనకు ఇచ్చినంత ప్రాముఖ్యతను కూడ ఇస్లాం ధర్మముకు ఇవ్వకపోవడంను చూసి నా మనస్సు ఆవేధన చెందుతుంది, బాధ పడుతుంది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 61-62, ప్రచురణ 2018)

### 125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 03 ఏప్రిల్ 2015 తేదీన మస్జిద్ బైతుఫుతుహ్ లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక రోజు విహారమునకు తమ మిత్రులతో కలిసి బయటకి వెళ్లిరి. మార్గమధ్యలో అల్లాహ్ అనుగ్రహముల, సహాయముల ప్రస్తావన వచ్చెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. సత్యమును ప్రకాశింపజేయుటకు, ఈ సంఘమును బలపరచుటకు అలాహ్ ఎంతో అధికముగా శ్రద్ద ప్రదర్శించుచున్నాడు. అయినను ప్రజల కనులు తెరుచుకోవడం లేదు. మరల ఇట్లనిరి ఒక వ్యతిరేకి నాకిట్లు వ్రాసెను. మీ వ్యతిరేకతలో ప్రజలు ఎలాంటి తగ్గుదల చేయలేదు. కాని మాకు ఒక విషయము అర్థము కావడం లేదు. ఇంత వ్యతిరేకత ఎదురైనను మీరు ప్రతి విభాగములో సఫలమగుచున్నారు.

వారితో అల్లాహ్ వాగ్దానములున్నందు వలన ఈ ఫలితములు అప్పుడు ఏర్పడినవి. అప్పుడే కాదు నేడు కూడ వ్యతిరేకులు ఎంతో కృషి చేయుచున్నారు. కాని అల్లాహ్ కృపానుసారము ఈ సంఘము ప్రగతి చెందుచున్నది. ప్రపంచములోని ఏ కోణములోనైనను వ్యతిరేకులు అహ్మదీయులను అణగదొక్కుటకు కృషి చేసినారో అల్లాహ్ ఆయా దేశములలో అహ్మదీయుల త్యాగముల ప్రమాణములను పెంచినాడు. మరియు ప్రపంచములోని ఇతర దేశములలో కూడ జమాఅత్ అభివృద్ధికి మార్గములను తెరిచెను. కేవలము మనము మన ప్రయత్నంతో అభివృద్ధికై ప్రయత్నించినచో ఎన్నటికి సఫలము కాకుంటిమి. నిస్సందేహముగా అహ్మదియ్యత్ అల్లాహ్ నాటిన మొక్క, అల్లాహ్ ఏ విధముగా అనుగ్రహించుచున్నాడో, ఏ విధముగా ప్రజల హృదయములను తెరుచుచున్నాడో, ఏ విధముగా అహ్మదియ్య సందేశము వారి వరకు అందించుచున్నాడో సూచించు పలు దైవానుగ్రహ సంఘటనలను ఇప్పుడు నేను ప్రస్తావింతును.

నైజేరియా ముబల్లిఘ్ సిల్సిలా ఇట్లు వ్రాసిరి. ఒక ప్రచార పర్యటనలో భాగంగా ఒక మట్టి దారిని అనుసరించితిమి. దారి పొడవున ప్రచారము చేసితిమి. మూడు రోజుల తర్వాత అదే దారిన తిరిగి వచ్చుచుండగా ఒక చోట ప్రజలు మమ్ములను నిలిపివేసి మేమందరము మీ రాక కొరకు ఎదురు చూచుచున్నాము. మీరు మా ఇమామ్ గారి వద్దకు రాగలరని అనిరి. మేము ఇమామ్ గారి వద్దకు చేరుకోగా ఇమామ్ గారిట్లనిరి, మాకు ఇప్పుడే మీరు బైఅత్ ఫారం ఇవ్వండి – మేమందరం బైఅత్ చేయదల్చుకున్నాము, బైఅత్ చేయడంలో తొందర పడకండి అని నేను వారికి నచ్చజెప్పడం జరిగింది. అల్లాహ్ మాకు సంతృప్తి కల్గించెను. అందుచేత జమాఅత్ సత్యములో మాకు ఎలాంటి సందేహము లేదు. అల్లాహ్ ఏ విధముగా సంతృప్తి కలిగించెను. అను సంఘటనను వారిట్లు తెలిపిరి. మీరు ఇక్కడి నుండి వెళ్లిపోయిన తర్వాత మారాది నగర వహబీల పెద్ద ఇమామ్ గారు తమ బృందముతో కలిసి ఇక్కడికి వచ్చి, ఇట్లనిరి. అహ్మదీయులు అవిశ్వాసులు అవిశ్వాసులను మీరెందుకు మస్జిద్‌లోకి వచ్చి ప్రచారము చేయుటకు అనుమతించిరి, ఇలా ఎందుకు చేసారు అని ప్రశ్నించగా, ఇదే భేదము మీలో అహ్మదీయులలో యున్నదని ఇమామ్ గారనిరి. మీరిక్కడికి వచ్చినప్పటి నుండి అవిశ్వాసము తప్ప మరేమి మాట్లాడలేదు. కాని అహ్మదీయులు ఇక్కడ వున్నంత వరకు పవిత్ర ఖుర్ఆన్, హదీసు తప్ప మరేమి మాట్లాడలేదు. దీని వలన అహ్మదీయులు అవిశ్వాసులైనచో మాకు వారి అవిశ్వాసము ఇష్టమే, దీనితో వహాబీల పెద్ద ఇమాం అప్రతిష్ఠపాలై వెనుదిరిగి వెళ్ళి పొయిరి, గ్రామస్థులు మన ముబల్లిఘ్, మురబ్బిగారిని బైఅత్ ఫారం ఇవ్వమని పదే పదే కొరగా ఆ సమయంలో వారి వద్ద ఫారం లేకుండేను కాని తదుపరి బైఅత్ చేయించడం జరిగినది. అల్లాహ్ కృపానుసారము అక్కడ బైఅత్‌లు అయి ఒక పెద్ద జమాఅత్ ఏర్పడినది.

తన్జానియా నుండి టబూరియా ముబల్లిఘ్ సిల్సిలా ఇట్లు వ్రాసిరి. ఇక్కడ ఒక పెద్ద జమాఅత్ ఎర్పడినది. ఈ జమాఅత్ టబూరియా నగరము నుండి 35 కి॥ మీ॥ దూరములో గలదు. ఒక అహ్మాదీ మిత్రుడు సులెమాన్ జుమా గారి ద్వారా ఇక్కడ జమాఅత్ ఏర్పాటైనది. వారక్కడికి వెళ్లి ప్రచారం చేస్తు లీఫ్‌లెట్స్ పంచి పెట్టెవారు. తద్వారా అక్కడ కొందరు బైఅత్ చేసిరి. అనంతరం ముఅల్లిమ్ సిల్సిలా పదే పదే అక్కడ పర్యటించి ప్రచారము చేసిరి. తద్వారా మరి కొందరు బైఅత్ చేసిరి. అల్లాహ్ కృపానుసారము అక్కడ ప్రతి రోజు జమాఅత్ పెరుగుచున్నది. జమాఅత్ సభ్యులు బీదలైనను విశ్వాస కాంతితో నిండియున్నారు. స్వయం సహాయము క్రింద అక్కడ మట్టితో ఒక మస్జిద్ నిర్మించుకొనిరి. చందా వ్యవస్థలో కూడ అందరు చేరినారు.

మాలీ అమీర్ గారిట్లు వ్రాసిరి. తీజానియా వర్గ ఒక పెద్ద ఇమామ్ ఆదమ్ తిన్కా గారు బైఅత్ చేసిరి. బైఅత్ చేయుచుండగా వారిట్లు తెలిపిరి. చాలా కాలము నుండి జమాఅత్ కేసెట్లు, రేడియోలు వినుచుండిరి. మాలీలో అల్లాహ్ కృపానుసారము మన రేడియో స్టేషన్లు నుండి జమాఅత్ కృపానుసారము ఎఫ్.ఎమ్. రేడియో స్టేషన్ సుమారు 70, 80 మైళ్ల దూరము వరకు విస్తరించియున్నది. విస్తృతంగా ప్రచారము జరుగుచున్నది. వారి స్వర్గీయ తండ్రి ఆదమ్ గారు తీజానియా వర్గములో పెద్ద ఇమామ్‌గా యుండిరి. అ ప్రాంతములోని 93 అన్యారాధన గ్రామాలను వారు ముస్లిములుగా మార్చిరి. ఒక రోజు వారు స్వప్నములో ఇట్లు చూచిరి. అహ్మదియ్యత్ నిజమైన మార్గము. అతడు అనగా వారి కుమారుడు అహ్మదియ్యత్‌ను వ్యాపింపజేయుటకు చాలా కృషి చేయవలెనని వారి స్వర్గీయ తండ్రి ఆదమ్ సూచించిరి.

అనంతరం వారు ముఅల్లిమ్ గారితో సమావేశమై, మా ముఅల్లిమ్ గారితో కలిసి ఒక గ్రామమునకు ప్రచారమునకు వెళ్లిరి. ఆ గ్రామస్తులు గతములో అన్యారాధకులుగా యుండిరి. వారి తండ్రి వలన ముస్లిములైరి. ఆ గ్రామ ఇమామ్ ప్రస్తుతము 87 సం॥ వయస్కులు ఆదమ్ గారికి సమీప మిత్రులుగా యుండిరి. వీరు వారిని కలిసినప్పుడు వారు రేడియోలో జమాఅత్ ప్రచారం వినినట్లు, వాస్తవానికి జమాఅత్ అహ్మదియ్యదే సరియైన మార్గమని, అంతేగాక వారు ఆదమ్ తిన్కారా గారిని ఈ సందేశమును వ్యాపించజేయుటకు. చాలా ప్రయత్నించవలెనని ఉపదేశించిరి, ఈ విధముగా ఆ ఇమామ్ గారు స్వప్నంలో వారి తండ్రి వినిపించిన పదాలనే వినిపించెను, అనగా తండ్రి స్నేహితుడి ద్వారా ఆ పదములనే పలికించడం జరిగినది. ఆ రాత్రి వారక్కడ ప్రచారము చేసిరి. అల్లాహ్ కృపానుసారము 3400 మంది బైఅత్ చేసిరి.

అధే విధమగా సగ్రాలడాక అనే మరో గ్రామానికి ప్రచార నిమిత్తం వెళ్ళిరి – అచట జనులు సమావేశమవడంతో వారికి ప్రచారం చేసిరి, కొద్ది సమయం తరువాత కొంత మంది అచట నుండి వెళ్ళిపోయిరి, దాంతో అచట అహ్మదీయులెవ్వరు లేరని ఆలోచించసాగిరి, కాని వారి ఆలోచనలకు భిన్నంగా వెళ్ళినవారిలో కొందరు వారి గృహాలకు వెళ్ళి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు నా ఫొటోలను మరియు కొన్ని లీఫ్ లెట్స్‌ను తమతో తీసుకవచ్చి మీరు పచారం ప్రారంభించినప్పుడే మా స్వర్గియ సోదరుడు తెల్పిన జమాఅత్ వారేనని అర్ధం అయినట్లు తెల్పిరి, మరల వారు ఇలా తెల్పిరి, వారి ఒక సోదరుడు గౌస్సాఫనగారు ఘాన వెళ్ళి, అచటనే అహ్మదియాత్‌ను స్వీకరించిరి, తరువాత వారు బోర్కీనఫాసు పట్టణంలోని బూబూజులుసొలో నివాసం ఎర్పర్చుకొనిరి, 2010లో వారు మమ్ములను కలవడం కొరకు వచ్చినప్పుడు వారి వద్ద ఫోటోలు, పుస్తకాలు ఉండెను, అతను ఇచట ఆనార్యోగం చెంది ఇచటనే పరమపదించెను, నేడు అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను మా వద్దకు తిసుకవచ్చాడు, దీనిని గూర్చిన ప్రచారం మా సోదరుడు చేసేనాడు, మా గ్రామ ప్రజలందరం బైఅత్ చేస్తాము, ఆ రోజు అల్లాహ్ అనుగ్రహం వలన సుమారు 1000 మంది జమాఅత్‌లో చేరిరి,

మాలీ రీజన్‌లోని జీమా నుండి అక్కడి ముఅల్లిమ్ గారిట్లు వ్రాసిరి, ఒక రోజు మా రీజన్‌లోని ఒక అహ్మదీ అబ్దుస్సలాం తరావ్రె గారు తమ సమీప గ్రామమునకు వెళ్లిరి. అక్కడి గ్రామస్తులు వారితో ఇట్లనిరి. ఇక్కడ చాలా కాలము నుండి వర్షము కురవడం లేదు, మీ జమాఅత్ నిజమైనచో వర్షము కొరకు దుఆ చేయలగరు. ఒక వేళ వర్షం కురిసినచో మీ జమాఅత్ స్వచ్ఛమైనదని మరియు దేవుని సహకారం మీకు గలదని మేము విస్వసించుదుమనిరి. అప్పుడు అబ్దుస్సలాం గారు నవాఫిల్ సల్పిరి, ధుఖంతో దుఆ చేసిరి, ఓ అల్లాహ్! నీ మహ్ది సత్యనిదర్శనం కోసం ఈ రోజే ఇచట వర్షాన్ని కురుపించుము. ఈ ముఅల్లిమ్ గారు అక్కడి నివాసులే.

(10వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ చేసినందున మనకు లభించిన వరములు, శుభములలో ఒక పెద్ద శుభము, వరము మనకు జల్సా సాలానా (వార్షిక సభ)ల రూపంలో లభించుచున్నది. తద్వారా మనము మన ఆధ్యాత్మిక, ప్రవర్తన, విద్యా మెరుగు కొరకు కృషి చేయవచ్చును. అల్లాహ్ తఆలా సామీప్యము పొందుటకు, ధర్మబద్ధతలో ముందడుగు వేయుటకు ఏర్పాట్లు చేసుకొనవచ్చును. ఒకరు మరొకరి హక్కులను చెల్లించుటకు తమ మనసులను కల్మషం లేకుండా చేసుకొనవచ్చును.

పీర్లు, ఆస్థాన పండితులు వర్ధంతులు (ఉర్సు), జాతరల పేర్లతో ప్రజలను ప్రోగు చేసినట్లు, బాహ్య గొప్పతనమును ప్రదర్శించుటకు, ప్రపంచానికి సంఖ్యా బలమును చూపుటకు అనుచరులను ప్రోగు చేయలేదని, కేవలం దేవుని ప్రజల సంస్కరణ ఉద్దేశముతోనే ఈ జల్సాలను నిర్వహించడం జరుగుతుందని, తద్వారా వారు దేవుని హక్కులను నెరవేర్చు వారు కావలెనని, అదే విధముగా దేవుని దాసుల హక్కులను కూడ నెరవేర్చు వారు కావలెనని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఎంతో స్పష్టముగా తెలియజేసినారు. తమను తాము సంస్కరించుకొనని వారిపట్ల కేవలం అయిష్టతనే వ్యక్తపర్చడం కాకుండా వారిపట్ల అసహ్యాన్ని కూడ ప్రదర్శించిరి.

సభకు హాజరైనవారు, విధులు నిర్వహించు సేవకులు ఈ రోజులలో సదా దైవ స్మరణలో నిమగ్నమై వుండవలెను. అల్లాహ్ తఆలా సామీప్యము పొందుటకు కృషి చేయవలెను. అల్లాహ్ తఆలా మనలను గుర్తుంచుకొనుట కంటే గొప్ప విషయమేముండును. కావున ఈ స్థాయికి చేరుటకు మనము కృషి చేయవలెను. అప్పుడే మనము హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఆదేశము మేరకు ఆకాశమున వారి జమాఅత్‌లో పరిగణింపబడుదుము.

తమను తాము పరిశీలన చేసుకోవలెను. రెండు నాలుకల ధోరణి ఉండకూడదు. ఇలాంటి వారు తమ మనస్సులో ఉన్న కల్మషాన్ని తొలిగించుకోవాలి. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు క్షమాగుణం, మన్నింపు, శాంతి మార్గములను ఎంచుకోవాలి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరిన తరువాత తమలో ఆధ్యాత్మిక, గుణగణాలలో విశిష్ట పరిణితి వచ్చిందని ప్రపంచానికి చాటి చెప్పాలి.

సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 05 **జులై** 2019 ( 05 వఫా 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

జుమా ప్రసంగం ప్రారంభించుటకు ముందు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ జల్సా నిర్వాహకులతో ముచ్చటించిన తరువాత ఇట్లుడిగిరి. చివరి వరస వరకు స్పష్టముగా వినబడు తుందా?, మీరు పరీక్షించి చూశారా?, సరైన ఏర్పాట్లు చేశారా?.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ చేసినందున మనకు లభించిన వరములు, శుభములలో ఒక పెద్ద శుభము, వరము మనకు జల్స సాలానా (వార్షిక సభ)ల రూపంలో లభించుచున్నది. తద్వారా మనము మన ఆధ్యాత్మిక, ప్రవర్తన, విద్యా మెరుగు కొరకు కృషి చేయవచ్చును. అల్లాహ్ తఆలా సామీప్యము పొందుటకు, ధర్మబద్ధతలో ముందడుగు వేయుటకు ఏర్పాట్లు చేసుకొనవచ్చును. ఒకరు మరొకరి హక్కులను చెల్లించుటకు తమ మనసులను కల్మషం లేకుండా చేసుకొనవచ్చును. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఏ ఉద్దేశముతో జల్సను ప్రారంభించారో దానిని పూర్తి చేయుటకు కృషి చేయవచ్చును. పరస్పరం కలహాలను, వివాదములను శాంతి, సంధితో పరిష్కరించుకొనుటకు ప్రయత్నించవలెను. తమను తాము వృధా పనుల నుండి దూరముంచుకొనుటకు ప్రయత్నించవలెను. జల్సా నిర్వహణ ఉద్దేశములలో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఈ విషయములన్నిటిని వివరించినారు.

అధిక సంఖ్యాక అహ్మదీయులు జల్సా సాలాన నిర్వాహన కొరకు సంవత్సరమంతయు కృషి చేస్తూంటారు. క్రొత్త సంవత్సరము ప్రారంభము కాగానే ఈ జల్సా సాలాన నిర్వాహన పనులను ఎక్కువ ఉత్సాహం, ఆసక్తితో చేస్తూంటారు. పాకిస్తాన్ నుండి ఇక్కడి నూతనంగా వలస వచ్చి ఇక్కడి పౌరసత్వం పొందిన వారు, ఇక్కడ చాలా కాలం నుండి ఉన్నవారికి కూడ ఒక ఉత్సాహం ఉంటుంది, ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తుంటారు. ఎందుకనగా వారు అక్కడి చట్టాల అంటకాల వలన జల్సాలను నిర్వహించుకోలేక పోవుచున్నారు. జల్సా సాలన అంటే ఏమిటి? అనే విషయం కూడ నేటి తరానికి బహుశా తెలియకపోవచ్చును. ఇలాంటి వారి సంఖ్యల వందల నుండి వేలకు పెరిగిపోతుంది. ఇంకా పెరిగి ఉండవచ్చును. ఈ కారణం చేతనే అనేకులు ఇతర దేశాలలో నిర్వహించ బడుచున్న జల్సాలలో పాల్గొనుటకు ఆయా దేశాలకు చేరుకుంటున్నారు. జర్మనికి కూడ పెద్ద సంఖ్యలో ఇతర దేశాల నుండి ప్రజలు వస్తున్నారు. ఈ సంవత్సరము ఆఫ్రికా నుండి పెద్దసంఖ్యలో జల్సాలో పాల్గొనుటకు రావడం జరిగింది. అందులో జర్మనికి చెందిన వారు కూడ కొందరు ఉన్నారు. జల్సా నిర్వాహన లక్ష్యమును సాధించాలనే ఉద్దేశంతోనే జల్సాలో పాల్గొనాలనే ఉత్సాహం, ఎదురుచూపులు అహ్మదీయులకు ఉండాలి. ఇందుకై ఎదురు చూడాలి. ఈ ఉద్దేశాన్ని కల్గి ఉండని, ఈ సంకల్పంతో జల్సాలో పాల్గొనని వారు జల్సా కోసం ఎదురుచూడడం, జల్సాలో పాల్గొనడం అన్ని వ్యర్థమే అవుతాయి. కావున జల్సాలో పాల్గొను స్త్రీ పురుషులందరు తాము అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించుచున్నామా? లేదా?, ఈ ఉద్దేశముతో జల్సలో పాల్గొంటున్నామా ? ధర్మబద్ధతలో ముందడుగు వేయుటకు కృషి చేయుచున్నామా? గొప్ప ప్రవర్తనలను ప్రదర్శించుచు ఒకరు మరొకరి హక్కులను చెల్లించుటకు ప్రయత్నించుచున్నామా? లేదా? ఈ అభిప్రాయముతో ఇక్కడికి వచ్చామా? అని గమనించవలెను. అలా కానిచో నేను ముందుగా తెల్పినట్లుగా ఈ జల్సాలో పాల్గొనడం, జల్సా కొరకు ప్రయాణించడం అన్ని వ్యర్థము, నిష్ప్రయోజనము. పరిసరాలు తప్పకుండా ప్రభావాన్ని చూపుతాయి, కాని ఆ ప్రభావాన్ని స్వీకరించుటకు మానవుడు కూడ తన వంతుగా ప్రయత్నం చేయాలి. కావున ఇందుకై మనం తప్పకుండా ప్రయత్నం చేయాలి. తద్వారా మనం పై అంశాలను పొందవచ్చును. అల్లాహ్ తాలా అనుగ్రహాలను పొందువార మగుదుము. సభలో పాల్గొను వారి కొరకు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం చేసిన దుఆలకు అర్హులగుదుము.

ఈ లక్ష్యముతో జల్సాలో పాల్గొనని వారిపట్ల మరియు తమ తమ ప్రాంతాలకు వెళ్ళి జల్సాలో తెల్పిన విషయాలకు అనుగుణముగా

నడుచుకొనని వారి పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అయిష్టతను వ్యక్తపర్చినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

" నేటి కాలపు పీర్ల వలె కేవలం బాహ్య గొప్పతనము చూపించుటకు నా అనుచరులను ప్రోగు చేయుటను నేను ఏ మాత్రం ఇష్టపడను. ప్రజా సంస్కరణ ఉద్దేశముతోనే నేను వీరిని సమావేశపర్చుచున్నాను."

(షహాదతుల్ ఖుర్ఆన్, రూహానీ ఖజాయిన్ సంపుటి 6, పుట 395)

పీర్లు, ఆస్థాన పండితులు వర్ధంతులు (ఉర్సూ), జాతరల పేర్లతో ప్రజలను ప్రోగు చేసినట్లు, బాహ్య గొప్పతనమును ప్రదర్శించుటకు, ప్రపంచానికి సంఖ్యా బలమును చూపుటకు అనుచరులను ప్రోగు చేయలేదని, కేవలం దేవుని ప్రజల సంస్కరణ ఉద్దేశముతోనే ఈ జల్సాలను నిర్వహించడం జరుగుతుందని, తద్వారా వారు దేవుని హక్కులను నెరవేర్చు వారు కావలెనని, అదే విధముగా దేవుని దాసుల హక్కులను కూడ నెరవేర్చు వారు కావలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో స్పష్టముగా తెలియజేసినారు. తమను తాము సంస్కరించుకొనని వారిపట్ల కేవలం అయిష్టతనే వ్యక్తపర్చడం కాకుండా వారిపట్ల అసహ్యాన్ని కూడ ప్రదర్శించిరి. ఒకవైపు మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆకాంక్షను నెరవేర్చినట్లు నటిస్తూ, మరోవైపు మనం బైఅత్ చేసినప్పటికి మన హృదయాలలో ప్రాపంచిక వ్యామోహమే ఉన్నచో, ఈ ప్రాపంచిక వ్యామోహంపై అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల అభిమానం ఆధిక్యం చూపనిచో, అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశానుసాలకు అనుగుణముగా జీవితం జీవించనిచో, ఇక్కడ ఏకమైన మూడు రోజులలో కూడ మనకు ప్రాపంచిక ధ్యాసయే ఉన్నచో ముప్పై వేలు, ముప్పైఐదు వేలు, నలభై వేల సంఖ్యలో ఏకమవడం వలన ఏం ప్రయోజనం?. కావున మనం ఈ విషయాలను ఒక్కసారి క్షుణ్ణంగా పరిశీలించుకోవాలి.

ఆధ్యాత్మిక సంస్కరణకు, ప్రగతికి మూలమైన రమజాన్ నెల కొన్ని రోజుల క్రితమే ముగిసింది. ఈ మాసంలో ప్రతి విశ్వాసికి వ్యక్తిగత ప్రార్థనలతో పాటు ఉపవాసములుండు, దైవ స్మరణ చేయు అవకాశము లభించినది. ఇప్పుడు మరోసారి మూడు రోజుల శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ఈ శిబిరంలో ధార్మిక, బోధనాపరమైన ప్రగతికి చేందిన అవకాశాలతో పాటు, ఆరాధనల, దైవస్మరణ చేయు వాతావరణం కల్పించడం జరుగుతుంది. పై అంశాలన్ని పొందుటకు ఐక్యతతో ప్రయత్నించుటకు ఇదొక చక్కటి అవకాశం. అందరు ఐఖ్యతతో ప్రత్యేకముగా ప్రార్థనలు చేస్తుంటారు, నవాఫిల్ సల్పుతుంటారు, తహజ్జుద్ నమాజ్ సల్పుతుంటారు. తమకు జ్ఞాపకం ఉన్నటువంటి దుఆలను, స్మరణలను తమ తమ మాతృభాషలో వేడుకుంటారు. ఒకవేళ అందరు కలసి స్మరణలు చేయుచున్నచో అది కూడ సామూహిక స్మరణగా మారును. ఇలాంటి వాతవరణం నుండి ఒకవేళ మనము ప్రయోజనము పొందనిచో మరెప్పుడు ప్రయోజనము పొందగలము.

కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనపై ఒక పెద్ద భాధ్యత మోపి తమను విశ్వసించిన వారితో గొప్ప ఆశయములు ఆశించారు. ఇది సాధరణమైన విషయం కాదు. అల్లాహ్ పట్ల ప్రేమ, అతని ప్రవక్త పట్ల ప్రేమ కంటే ప్రాపంచిక ప్రేమ తగ్గినప్పుడే ఈ వాతావరణముతో నిజమైన లబ్ధిని పొందగలము. ప్రపంచములో నివసించుచు ప్రాపంచిక ప్రేమకు అల్లాహ్ తఆలా ప్రేమ, అతని ప్రవక్త ప్రేమ కంటే తక్కువ స్థాయి కలిగించుట ఒక గొప్ప విషయము. ఈ అంశమే ఒక వ్యక్తిని నిజమైన విశ్వాసిగా తీర్చిదిద్దును. ఈ మూడు రోజుల జల్సా తరువాత ప్రాపంచిక కార్యకలాపాలు కూడ నిర్వహించవలసి ఉంటుంది. ప్రాపంచిక పనులు ఉన్నప్పటికి కూడ మనం ధార్మికతకు అధిక ప్రాధాన్యతనిచ్చినప్పుడే ఈ శిక్షణా శిబిరం, ఈ జల్సాలో పాల్గొనడం ప్రయోజనంను కల్పించును. ఈ మూడు రోజులు ప్రాపంచిక ప్రేమా భిమానాలను పూర్తిగా తగ్గించుకోవలసి ఉంటుంది.

సంతను ఏర్పాటు చేయడం, స్టాల్స్ ఏర్పాటు చేయడం, ప్రాపంచిక సామాగ్రిల క్రయవిక్రయాలు జరపడంను కూడ మనం ఈ జల్సా రోజులలో చూస్తుంటాము. వీధుల వెంట తిరగడం, కొనుగోల్లు చేయడం, తమ వస్తువులపై అధిక లాభాలు పొందుటకు ప్రయత్నించడం వంటివి కూడ ప్రాపంచికతయే అనబడునని జల్సాలో పాల్గొనువారు, దుకాణాలను ఏర్పాటు చేయువారు తెలుసుకోవాలి. కావున కొనుగోలు దారులు, విక్రయదారులు జల్సా సమయంలో ఇలాంటివి చేయకుండ ఉండటం చాలా మంచింది. జల్సాలో పాల్గొనుటకు వచ్చినవారు ప్రత్యేక శ్రద్ధతో జల్సా కార్యక్రమాలను వినుటకు ప్రయత్నించాలి. విరామ సమయంలో ఇరువురికి అనుమతి లభించును, క్రయవిక్రయాలు జరుపుకోవచ్చును. వీధులోకి వెళ్ళవచ్చును, వీధి హక్కులను కూడ చెల్లించవలెను. వీధి హక్కులు ఏమిటనగా, వచ్చేవారు పోయేవారు పరస్పరం సలాంలు చేసుకోండి, దైవస్మరణలో లీనమవండి, దుకాణాలలో ఏదేని నచ్చిన వస్తువు కోసం గుమికూడి త్రోపులాడు కోకూడదు. దుకాణదారులు సరైన ధరలకు తమ వస్తువులను విక్రయించవలెను. ఇతరుల అవసరంను చూసి ఎక్కువ ధరలకు అమ్ముటకు ప్రయత్నించకూడదు. వీధి నుండి తిరిగి వచ్చేవరకు దైవ స్మరణను చేస్తూనే ఉండాలి. దుకాణదారులు కూడ తమ తమ దుకాణములలో దైవ స్మరణ చేస్తుండాలి. బాహ్యాముగా మనము ఈ విధముగా నడుచుకున్నచో మన మనస్సుకూడ పవిత్రమగును. మనలో ధార్మికత కలుగును, అల్లాహు పట్ల ప్రేమాభిమానాలు జనించును. మనలో ఈ సత్కార్యములు జనించుటకు, మన ధార్మికత ప్రామాణికమును పెంపొందించు అంశను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ప్రపంచము నుండి అదృశ్యమైన నిజమైన జ్ఞానము, ఈ లోకములో కనుమరుగైన స్వచ్ఛమైన ధర్మబద్ధత, పవిత్రతను మరల స్థాపించు ఉద్దేశముతోనే అల్లాహ్ తఆలా ఈ జమాఅత్‌ను ఏర్పాటు చేసెను."

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 277-278)

తమ ధర్మబద్ధత ప్రామాణికమును పెంచుకోవాలని సూచించు వారొక సారి మనందరిని ఉద్దేశించి ఇట్లనిరి.

"తమను తాము నా జమాఅత్‌లో పరిగణించువారందరు! నిజమైన రీతిలో ధర్మబద్ధత మార్గములో పయణించినప్పుడే మీరు ఆకాశమున నా జమాఅత్ సభ్యులుగా పరిగణించబడుదురు."

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 15)

అల్లాహ్ తఆలా వైభవము, ప్రేమను తమ హృదయములో కలిగించుకోవాలని సూచించుచు మరో సందర్భమున వారిట్లనిరి.

"అల్లాహ్ తఆలా వైభవమును మనసులలో స్థిరపర్చుకోండి. అతని ఏకత్వమును నోటితో అంగీకరించటమే గాకుండా ఆచరణాత్మకంగా కూడ ఆచరించి చూపండి. తద్వారా అల్లాహ్ తఆలా కూడ ఆచరణాత్మకంగా తమ కరుణ, ఉపకారమును మీపై ప్రదర్శించును."

(అల్ వసియ్యత్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 308)

మనం ఏ విధముగా మనలో స్వచ్ఛమైన ధార్మికతను కల్పించుకోవాలి?. అనే విషయాన్ని ఎల్లప్పుడు మనం మన ముందుంచుకోవాలి. ఏదో ఒక పుణ్యకార్యము చేయుట ధర్మబద్ధత కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి. "అన్ని రకాల పుణ్యములను ఆచరించుట, అల్లాహ్ తఆలా అతని దాసుల హక్కులన్నింటిని చెల్లించుటయే నిజమైన ధర్మబద్ధత అనబడును."(బరాహీనే అహ్మదియ్యా భాగం5, అనుబంధం, రుహాని ఖజాయిన్ సంపుటి 21, పుట 210) ఈ ప్రామాణికమును ముందుంచుకొని మనం మన స్థితిని పరీక్షించుకున్నచో మనం ఏ స్థాయిలో ఉన్నమన్నది మనకు అర్థమవుతుంది.

కొందరు జమాఅత్ కార్యక్రమాలలో చాలా బాగా పాల్గొంటారు. కాని ఇంట్లో వారి భార్యా, పిల్లలు వారి వలన ఇబ్బంది పడుతుంటారు. మరికొందరు భార్యా పిల్లల హక్కులను చెల్లిస్తారు కాని అల్లాహ్ తఆలా హక్కు చెల్లించుటకు, అతని ఆరాధనల వైపు దృష్టి సారించుటకు

ప్రయత్నించరు. ఇలాంటి పిర్యాధులు వస్తుంటాయి. కొందరు బాహ్య రూపంలో ప్రార్థనలు చేస్తారు కాని సమాజములో పరస్పర సమస్యలలో ఒకరు మరొకరి హక్కులను హరించివేస్తారు. మరి కొందరు ప్రపంచీకులకు చూపించుటకు పుణ్యకార్యక్రమాలు చేస్తుంటారు. కాని అల్లాహ్ తాలా మన సంకల్పాలను కూడ చూస్తుంటాడని, అనుక్షణం మనలను గమనిస్తుంటాడనే విషయాన్ని వారు మర్చిపోతుంటారు. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు. నా జమాఅత్ సభ్యులుగా పరిగణింప బడుటకు, దేవుని ప్రీతిని పొందుటకు, అతని అనుగ్రహాలకు అర్హులగుటకు, అల్లాహ్ తఆలా దయ, కరుణను పొందుటకు అన్ని విధాలా, అన్ని కోణాలలో తమ ఆచరణాత్మక స్థితులను చక్కదిద్దుకొనవలసిన అవసరమున్నది. ఈ పుణ్యములను ఆచరించుటకు తగిన శ్రద్ధను కల్పించుటకే ఈ సభలు నిర్వహించ బడుచున్నవి. ఉపన్యాసకులు తమ తమ ఉపన్యాసాలలో ఈ విషయము వైపే శ్రద్ధ కల్పించుదురు. మన ప్రతీ పనిలో దేవుని ప్రీతియే కనిపించునట్లు చేయుటకు ఒక ప్రత్యేక వాతవరణాన్ని ఏర్పాటు చేసి మనకు శ్రద్ధ కల్పించడం జరుగుతుంది. ఈ లక్ష్యమును సాధించు విషయమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భములో ఇట్లనిరి.

"ఎవరి గురించి అల్లాహ్ తఆలా لَا تُلۡهِيۡهِمۡ تِجَارَةٌ وَّلَا بَيۡعٌ عَنۡ ذِكۡرِ اللّٰهِ (అన్నూర్: 38)" (అనగా వ్యాపారము గాని, క్రయ విక్రయాలు గాని దైవస్మరణను విస్మరింపజేయవు) "అని తెలిపెనో వారే దేవుని సంపూర్ణ దాసులని గుర్తుంచు కొనుము. మనస్సుకు అల్లాహ్ పట్ల నిజమైన అనుంబంధము, అభిమానం ఏర్పడినప్పుడు ఆ మనస్సు అల్లాహ్ నుండి ఎన్నడు దూరముండదు. అదొక అద్భుత స్థితి. ఉదా॥ ఏ విధముగానైతే ఒకరి కుమారుడు అనారోగ్యముతో బాధపడుచున్నప్పుడు అతడు ఎక్కడికి వెళ్లినా, ఏ పనిలో నిమగ్నమైనా అతని మనసు, ఆలోచన తన కుమారుని వైపే వుండును. అదే విధంగా ఎవరికైతే అల్లాహ్ పట్ల నిజమైన అనుంబంధము, అభిమానం ఏర్పడునో వారెట్టి స్థితిలో ఉన్నను అల్లాహ్‌ను విస్మరించరు." (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 20-21)

ఇటువంటి స్థితినే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలో చూడదలచెను. ఈ పరిస్థితినే కల్పించుకొనుటకు మనము ఇక్కడ సమావేశ మైనాము. ఈ స్థితిని పొందువారగుటకు మనలోని ప్రతి ఒక్కరు ఇందుకు ప్రయత్నించవలెను. అల్లాహ్‌తో దుఆ కూడ చేయవలెను. మనం ఈ స్థితిని ఏర్పర్చుకున్నప్పుడు, ఇందుకు ప్రయత్నం చేసినపుడు అల్లాహ్ తాలా కూడ మనలను గుర్తుపెట్టుకొనును. ఈ విషయమును అతడే ఈ విధముగా తెలిపెను. ఉజ్‌కురుల్లాహ యజ్‌కుర్‌కుమ్. అల్లాహ్ తాలా స్వయముగా గుర్తుంచుకునేవారు ఎంతటి అదృష్టవంతులు. కావున ఈ ప్రాపంచిక దినచర్యలలో మనం మన సంరక్షకుడిని మరిచిపోని విధముగా మన అల్లాహ్ మనలను అనుగ్రహించుగాకా! ఈ జల్సా రోజులలో మనలను స్వచ్ఛతతో అల్లాహ్‌ను స్మరించు వారిగా తీర్చిదిద్దును గాకా!, అల్లాహ్ తాలా మనలను గుర్తుంచుకొని తన అనుగ్రహాలకు అర్హులను చేయుగాకా!.

కావున సభకు హాజరైనవారు, విధులు నిర్వహించు సేవకులు ఈ రోజులలో సదా దైవ స్మరణలో నిమగ్నమై వుండవలెను. అల్లాహ్ తఆలా సామీప్యము పొందుటకు కృషి చేయవలెను. అల్లాహ్ తఆలా మనలను గుర్తుంచుకొనుట కంటే గొప్ప విషయమేముండును. కావున ఈ స్థాయికి చేరుటకు మనము కృషి చేయవలెను. అప్పుడే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆదేశము మేరకు ఆకాశమున వారి జమాఅత్‌లో పరిగణింపబడుదుము. మీరు నిశ్చయముగా ధార్మిక మార్గమును అనుసరించినప్పుడే మీరు ఆకాశమున నా జమాఅత్‌లో పరిగణింపబడుదురు అనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదాలు మనలో అందోళన కల్గించాలి. బైఅత్ చేసిన తరువాత తమ తమ బంధు మిత్రువుల హేవగింపులకు గురైనవారు మనలో అనేకులు గలరు. అహ్మదీయత్‌ను స్వీకరించినందున అహ్మదీయ వ్యతిరేకుల దౌర్జన్యాలను ఎదుర్కొంటున్నారనే కారణంతోనే మీలో అనేకులు ప్రస్థానం చేసి ఇక్కడికి రావడం జరిగింది. దేశ చట్టాలు కూడ మన ధార్మిక హక్కులను హరించి వేయసాగాయి. ఇన్ని జరిగినప్పటికి, అన్ని రకాల కష్టాలను ఎదుర్కొన్నప్పటికి , పాకిస్తాన్‌లో ఇతర దేశాలలో అహ్మదీయులు ఈ కష్టాలను ఎదుర్కొన్నప్పటికి కేవలం మన ఆచరణలలో చిన్న చిన్న లోపాల వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో పరిగణించబడనిచో, అల్లాహ్ తాలా గుర్తుంచుకొను అదృష్టవంతులలో మనం పరిగణించబడనిచో ఇది ఎంతటి నష్టమైన వ్యాపారమో ఆలోచించండి. కావున ఈ రోజులలో మనం చాలా అధికముగా దుఆలు చేయవలెను. అల్లాహ్ తఆలా ఇష్టపడని వారిలో మనము పరిగణింపబడకూడదని, అల్లాహ్ తఆలా ప్రస్తావించిన వారిలో మనము పరిగణింపబడాలని మనము దుఆలు చేయవలెను. అల్లాహ్ తఆలాతో మనము గట్టి సంబంధము ఏర్పరచుకొనువారము కావలెను. తమ హృదయముల అంధకారమును తొలగించుకొను వారము కావలెను. ఇక్కడ సభ జరుగుచున్నప్పుడు కూడ, విరామ సమయములలో కూడ, రాత్రి వేళలో కూడ అల్లాహ్ తఆలాతో ఇట్లు దుఆ చేయవలెను. ఓ అల్లాహ్! మేము సదుద్దేశముతో నీ మసీహ్ ప్రారంభించిన సభలో పాల్గొనుటకు వచ్చాము. నిశ్చయముగా ఇది నీ ప్రత్యేక సహాయము, అనుమతితో మొదలైనది. నీ ప్రీతిని పొందుటకు, నీ స్మరణలో ముందడుగు వేయుటకు, నీ ప్రేమను పొందుటకు మేము ఇందులో పాల్గొన్నాము. నీవు ఈ సభతో జోడించిన తమ శుభములన్నిటితో మాకు లబ్ది చేకూర్చుము. మాలో నీవు కోరిన పవిత్ర మార్పులు కల్గించుము. ఈ పవిత్ర మార్పులను స్థిరపర్చుటకై ఏ ఉద్దేశముతో నీవు ఈ కాలములో ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన బానిసను అవతంరింప జేశావో వారి బైఅత్‌లో మేము యదార్థ రూపంలో చేరుదుము కాక! అల్లాహ్ తఆలాతో సహాయము యాచించుచు, దురూద్, ఇస్తిఘ్ఫార్ చదువుచు మనము ఈ రోజులను గడిపినచో, తమ ఈ రోజులను అల్లాహ్ తఆలా కొరకు కేటాయించినచో మన ఆరాధనల ప్రామాణికము కూడ పెరుగును. అల్లాహ్ తఆలాతో సంబంధము వలన అల్లాహ్ తఆలా దాసుల హక్కులు కూడ చెల్లించు వారమ గుదుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ జల్సాల మరోక ఉద్దేశమును గూర్చి ఈ విధముగా తెల్పిరి. " జమాఅత్ సభ్యులు పరస్పరం పరిచయం చేసుకుంటూ, ప్రేమాభిమానాలను ఏర్పర్చుకోవాలి." (ఆస్మాని ఫైసలా, రూహానీ ఖజాయిన్ సంపుటి 4, పుట 352) కావున నూతనముగా జమాఅత్‌లో చేరే వారు పరస్పరం పరిచయం చేసుకుంటూ, ఒక అనుబంధాన్ని ఏర్పర్చుకొంటూ ప్రేమాభిమానాలను పెంపొందించు కోవడంతో పాటు, పురాతన అహ్మదీయులు కూడ ఈ బంధాన్ని పటిష్టం చేసుకొంటూ ప్రేమాభిమానాలను స్థిరపర్చుకోవడం చాలా ముఖ్యం. కేవలం అల్లాహ్ ప్రీతి కొరకు తమ సోదరున్ని ప్రేమించే వారికి అల్లాహ్ అధికముగా అనుగ్రహించును. కావున ఈ రోజులలో తమ కలహాలను కూడ దూరము చేసుకొనుటకు ప్రయత్నించండి. అంతేగాని ఇక్కడికి వచ్చాక ఎదురుపడి నప్పుడు కూడ పాత కలహాల వలన వారి ఆవేశం, అయిష్టతలు మిక్కిలి పెరగకూడదు. ఒకరి పట్ల మరకొరికి ద్వేషం, ఈర్ష్యలు పెరుగకూడదు. జల్సా వాతవరణంను చెడగొట్టువారు కాకూడదు. అలా ఆటంకం కల్గించినచో వారు అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందుటకు బదులుగా, దేవుని శాపంను, కోపాన్ని పొందు వారగుదురు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జల్సా సాలానను పుణ్యక్షేత్రములలో పరిగణించిరి. పుణ్య క్షేత్రములను అవమానించిన వారు దైవాగ్రహానికి గురగుదురు. (1931 నాటి జల్సా ప్రారంభోత్సవ కార్యక్రమము, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 12, పుట 389) కావున ఎంతో భయంకరమైన విషయమిది. ఎవరితోనైనా ద్వేషమున్నచో తక్షణమే వారితో సంధి కుదుర్చుకొనుటకు ముందగుడు వేయవలెను. తమ అహంకారాలలో బంధీలయ్యే బదులు, అసూయ అగ్నిలో దహనమయ్యే బదులు శాంతి, సంధితో కూడిన వాతావరణమును మనము ఏర్పాటు చేయవలెను. తమ హస్తముతో గాని నాలుకతో గాని మరో ముస్లిం (శాంతినాశించు వ్యక్తి)కి బాధ కలిగించని

వాడే ముస్లిం అను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. (సహి బుఖారి, కితాబుల్ ఈమాన్, బాబుల్ ముస్లిం, మన్ సలమల్ ముస్లిమీన్ మిన్ లిసాని వ యదహు హదీస్ 10).

ఈ ఆదేశము ప్రకారము మన పరిస్థితులు యున్నవా? అని మనము ఆత్మ పరిశీలన చేసుకోవలెను. మనము వంద శాతం ఆ ఉపదేశానికి అనుగుణముగా నడుచుకుంటున్నాము అని నిశ్చయముగా చెప్పుకోగలమా?. ఒకవేళ ఇది సత్యమే అయినచో ఖజాలో మరి ఎలాంటి సమస్యలు రాకూడదు. తమ హక్కుల కోసం కోర్టుల చుట్టు తిరుగకూడదు. చాలా విచారముతో ఈ విషయము చెప్పవలసి వస్తుంది. అనగా చిన్న చిన్న విషయముల వలన లేదా పాత కక్షల వలన జల్సా రోజులలో ఇటువంటి వాతావరణంలో కూడ కొట్టుకుంటారు. కొన్ని సందర్భాలలో రక్షకభటులను కూడ పిలవాల్సి వస్తుంది. ఇదొక విశ్వాసికి తగునా. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌లో చేరిన వారి కర్మలు ఇలా వుండవచ్చునా? నిశ్చయముగా కాదు. ఇటువంటి వారిని జమాఅత్ శిక్షించినా శిక్షించకపోయినా వీరు తమ కర్మల వలన అల్లాహ్ తఆలా దృష్టిలో జమాఅత్ నుండి బయటికి వెళ్లిపోయినట్లే అగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా వారు ఆకాశంలో మసీహ్ మౌవూద్ జమాఅత్‌గా పరిగణింపబడరు.

కావున తమను తాము పరిశీలన చేసుకోవలెను. రెండు నాలుకల ధోరణి ఉండకూడదు. ఇలాంటి వారు తమ మనస్సులో ఉన్న కల్మషాన్ని తొలిగించుకోవాలి. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు క్షమాగుణం, మన్నింపు, శాంతి మార్గములను ఎంచుకోవాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరిన తరువాత తమలో ఆధ్యాత్మిక, గుణగణాలలో విశిష్ట పరిణితి వచ్చిందని ప్రపంచానికి చాటి చెప్పాలి. ఇదే విధంగా హెూదాదారులు, జల్సా సేవకులు కూడ తమ సద్గుణముల ప్రామాణికములను పెంచుకొనుటకు ఈ రోజులలో ప్రయత్నించవలెను. గతంలో ఎవరితోనైన ఏదేని విషయంలో కోపతాపాలు ఉన్నచో ఈ జల్సా వాతవరణంలో ఇతరుల కన్న ముందే వారు శాంతియుతముగా, సంధిపూర్వకముగా నడుచుకొనుటకు ముందడగు వేయాలి. అంతేగాని ప్రతీకారం తీర్చుకోవాలని ప్రయత్నించకూడదు. జల్సా పాల్గొను ప్రతి వ్యక్తి అతిథుడే. కావున ప్రతి సేవకుడు, పదవి దారుడు బాధ్యతయుతముగా వ్యవహరిస్తూ, ఉత్తమముగా, ఉన్నతముగా వారికి అతిథి మర్యాదలు చేయవలెను. పదవి దారులు అధిక సహనాన్ని కల్గి ఉండే లక్షణాన్ని కల్గి ఉండాలి. పదవి దారులు కూడ తమను తాము సేవకులుగా భావించు కోవలెను. జమాఅత్ సభ్యులు, జల్సాలో పాల్గొను వారు పదవి దారులను జమాఅత్ వ్యవస్థకు ప్రతినిధులుగా భావించవలెను. అప్పుడే కలహాలు, వివాదములు దూరమై మంచి సమాజము ఏర్పడవచ్చును. పరస్పర వివాదములు దూరము కావచ్చును.

మరల నేను ఎంతో విచారముగా తెల్పు విషయమేమనగా, ఇక్కడి కొన్ని జమాఅత్‌ల పదవి దారులలో కొందరు తమ పదవుల పట్ల బాధ్యత యుతముగా వ్యవహరించలేదు. జల్సా రోజులను గూర్చి ప్రస్తావించడం లేదు. వీరు సాధరణ రోజులలో కూడ జమాఅత్ యొక్క పదవులను జమాఅత్ సేవను అల్లాహ్ అనుగ్రహముగా భావించకుండా ప్రాపంచిక పదువులుగా భావించి నడుచుకున్నారు. అందువలన అలాంటి వారిని మార్చవలసి వచ్చింది.

కావున అలాంటి వారు ఈ జల్సాలో పాల్గొన్నచో వారు ఆరాధనలలో, దైవ స్మరణలలో నిమగ్నమై గతంలో కన్న అధిక విధేయతను ప్రదర్శించుటకు ప్రయత్నించవలెను. ఒకవేళ వారి దృష్టిలో వారి విషయంలో తప్పుడు తీర్పు వచ్చినను వారు విధేయతను ప్రదర్శించగలరు. దేవుని సన్నిధిలో అధికముగా మోకరిల్లగలరు. జమాఅత్ వ్యవస్థ పట్ల తమ మనస్సులో చెడు అభిప్రాయమును కల్పించుకోకూడదు. ఒకవేళ తప్పుడు తీర్పు అయినచో అల్లాహ్ తాలా అన్నింటిని గ్రహిస్తూనే ఉన్నాడు. అతడు సర్వజ్ఞుడు, అతడు గత విషయాలను, ప్రస్థుత విషయాలను గూర్చి కూడ ఎరుగును. కావున అతని ముందు వినమ్రతతో మోకరిల్లినచో అతడు తప్పకుండా దుఆలను స్వీకరించును. కష్టాలను దూరం చేయును. ఇక్కడ గుర్తుంచు కోవలసిన అసలు విషయము పదవి కాదు. బైఅత్ హక్కు చెల్లించుటయే అసలు విషయము. హెూదాదారుడైనను లేక జమాఅత్ సభ్యుడైనను ఈ హక్కును చెల్లించుటకు ప్రయత్నించవలెను. ఈ హక్కు చెల్లించుట గురించి ఉపదేశము చేయుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

" ఓ నా జమాఅత్ సభ్యులారా! అల్లాహ్ తఆలా మీకు తోడుగా ఉండును గాకా!, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు పరలోకము కొరకు సిద్ధము చేయబడినట్లే ఆ సర్వశక్తిమంతుడు మిమ్ములను సిద్ధము చేయుగాక! ఇహలోకానికి ఎలాంటి ప్రాధాన్యత లేదనే విషయాన్ని గ్రహించుడు. ఇహలోకమునే సర్వముగా భావించేవాడు శాపగ్రస్తుడు. ఇహలోకము కొరకు మాత్రమే తపన పడువాడు దురదృష్టుడు. ఇటువంటి వ్యక్తి నా జమాఅత్‌లో యున్నచో అతడు అనవసరంగా తనను తాను నా జమాఅత్‌లో భావించు కొంటున్నాడు. ఎందుకనగా ఫలములివ్వని ఎండిన శాఖను అతను పోల్చియున్నాడు."

మరల ఇట్లనిరి. "ఓ అదృష్ట వంతులారా! మీ అభ్యున్నతి కొరకు నాకివ్వబడిన ఈ బోధనను మీరు పూర్తి శక్తితో ఆచరించండి. మీరు అల్లాహ్‌ను ఏకేశ్వరుడని, సాటిలేని వాడని భావించండి. ఆకాశములో గాని భూమిలో గాని అతనికి మరెవరిని భాగస్వామిగా చేయకుము. పరికరాలను వినియోగించకూడదని అల్లాహ్ తఆలా అడ్డు చెప్పలేదు. కాని అల్లాహ్‌ను వీడి పరికరాలనే నమ్ముకున్న వారు అన్యారాధకులు. హృదయ శుద్ధి చేసుకున్న వారు తప్ప మరెవరికి మోక్షము లభించదని అల్లాహ్ తఆలా ఆది నుండి బోధించుచున్నాడు. కావున మీరు హృదయాన్ని శుద్ధి చేసుకోండి, మానసిక కుట్రలు, కోపములను వీడండి. మానవుని మనోవాంచలలో ఎన్నో మలినాలుండును. కాన్ని అన్నింటికన్న పెద్ద మలినము గర్వము. ఒకవేళ గర్వము అనేది లేనిచో ఎవరు కూడ అవిశ్వాసులు కారు. కావున మీరు దయాళు హృదయులుగా మారండి. సాధారణముగా మానవజాతి పట్ల సానుభూతిని చూపుడు. వాస్తవానికి మీరు ప్రజలకు స్వర్గమార్గమును చూపుదుమని ఉపన్యాసాలు చేస్తుంటారు. మీరు ఈ తాత్కాలిక జీవితంలో ఒకవేళ ప్రజల చెడును కోరుకున్నచో మీరు మీ ఉపన్యాసాలలో సత్యులుగా ఎన్నడు నిలుచుదురు. అల్లాహ్ తఆలా విధించిన ఆదేశాలను మనస్పూర్తిగా భయముతో ఆచరించండి. మీరు వాటి గురించి ప్రశ్నించబడుదురు. అల్లాహ్ తఆలా మిమ్ములను తన వైపు ఆకర్షించుటకు, మీ హృదయములను పవిత్రము చేయుటకు నమాజులలో చాలా దుఆలు చేయుము. ఎందుకనగా మానవుడు నిస్సందేహంగా బలహీనుడు. దూరమగు ప్రతి పాపము అల్లాహ్

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)***

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: ***Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)***

తఆలా శక్తితో దూరమగును. మానవుడు అల్లాహ్ తఆలాతో శక్తి పొందనంత వరకు ఒక పాపమును వీడుట సాధ్యము కాదు. ఆచారము మేరకు కలిమా చదువుట ఇస్లాం కాదు. ఇస్లాం వాస్తవికత ఏమనగా మీ ఆత్మలు అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లవలెను. అల్లాహ్ తఆలా అతని ఆదేశములకు మీరు అన్ని విధాలా ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇవ్వవలెను." (తజ్కిరతు ష్షహాదతైన్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 63)

ఈ ప్రామాణికమును చేరుటకు మనలోని ప్రతి ఒక్కరు కృషి చేయవలెను. పదవి దారులు, సేవకులు, జమాఅత్ సభ్యులు అందరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరిన మనమందరిని వారు (అ) అదృష్టవంతులుగా సంభోదించడం జరిగింది. మనం అల్లాహ్ తాలా అనుగ్రహానికి అర్హులమగుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరినాము. నా ముందు కూర్చున్న మీరందరు అల్లాహ్ దృష్టిలో అదృష్టవంతులు. అతడే ఇందుకు అనుగ్రహించాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు భాగ్యమును కల్పించాడు. ఈ అదృష్టానికి నిదర్శనముగా నిలుస్తూ మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించారు. ఇది మొదటి అడుగు మాత్రమే కాని చివరి అడుగు కాదు. ఈ పరంపర చివరి స్థాయికి చేరుకొనుటకు వారికి అందించిన బోధనలను అనుసరించవలసి యున్నది. ఈ ఆలోచనలతోనే మనం ప్రాపంచిక వ్యాపారాలను, పనులను చేసుకోవాలి. నేను ముందుగా తెల్పినట్లుగా మనం అల్లాహ్‌ను స్మరించుకోవడంను మరిచి పోకూడదు. ప్రాపంచిక వ్యాపారాలను చేయకూడదని అల్లాహ్ తాలా అడ్డు చెప్పడం లేదు. వ్యాపారాలు తప్పనిసరి. సన్యాసిగా మారకూడదని, ప్రపంచమును వీడకూడదని, ప్రపంచీకుల నుండి వేరుచేయునట్టి విధముగా జీవితం గడుపకూడదని మాత్రమే ఆదేశిస్తున్నాడు. ప్రపంచములోనే జీవించాలని, కాని మానవుడు ధర్మముపై ప్రపంచానికి ఎలాంటి ప్రాధాన్యతనివ్వకూడదని ఆదేశిస్తున్నాడు. అన్ని వేళల ధర్మానికే ప్రాధాన్యత నివ్వవలెను. ప్రతి అహ్మది ముఖములో అహ్మదియ్యత్ రూపురేఖలు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆదర్శం, ఇస్లాం చరిత్ర గలవని ప్రతి అహ్మది సదా గుర్తుంచుకోవలెను. ఈ ముఖములను రక్షించుట ప్రతి అహ్మది కర్తవ్యము. ధార్మిక సేవలందించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించినవారు ఈ బాధ్యతను నిర్వర్తించుటకు ముందుండవలెను. మా బైఅత్ చేసినామని ప్రటకించిన తర్వాత మమ్ములను అపనిందకు గురిచేయకూడదను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆదేశమును ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. (మల్ఫూజాత్ సంపుటి 10, పుట 137)

ఈ ఆదేశమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. ఇది కేవలం పదవి దారులకే వర్తించును, సాధారణ ప్రజానికంనకు వర్తించదని ఎవరు భావించ కూడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్‌లో చేరిన ప్రతి ఒక్కరిని గూర్చి పై విధముగా ఆదేశించడం జరిగింది. కావున మనం ఎన్నడు కూడ మన ఆచరణలో వాక్కులలో భిన్నత్వము ఉండకుండా చూసుకోవాలి. అలా కానిచో నేను ముందు తెల్పినట్లుగా మన బైఅత్ వాగ్దానము మరియు ప్రతిజ్ఞలు అన్ని వ్యర్థమే అగును. అదే విధముగా జల్సా పాల్గొనడం కూడ ప్రాపంచిక ప్రయోజనం కొరకే అనబడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక దుఆను నేనిప్పుడు ప్రవేశపెట్టుచున్నాను. వారిని విశ్వసించినవారి పట్ల వారికున్న ఆవేదన దీనితో అర్థమగును. వారు అలైహిస్సలాం ఇట్లనిరి.

నేను "దుఆ చేయుచున్నాను. నా తుది శ్వాస వరకు చేస్తూనే వుంటాను. ఆ దుఆ ఏమనగా! నా ఈ జమాఅత్ సభ్యుల హృదయములను అల్లాహ్ తఆలా పవిత్రము చేయుగాక! తన కరుణామయ హస్తమును పొడిగించి వీరి హృదయములను తమ వైపు ఆకర్షించుగాక! అన్ని మోసములు, దుష్టత్వములను వారి హృదయముల నుండి దూరము చేయుగాక! పరస్పరం నిజమైన ప్రేమను కలిగించుగాక! ఈ దుఆ ఏదో ఒక సందర్భమున ఆమోదించబడునని నేను నమ్ముచున్నాను. అల్లాహ్ తఆలా నా దుఆను వృధా చేయడు."

ఈ దుఆ మన పట్ల పూర్తి కావలెనని, మన సంతానము పట్ల పూర్తి కావలెనని, ప్రళయ దినము వరకు ఈ దుఆతో మన సంతానము లబ్ధి పొందవలెనని మనము అల్లాహ్ తఆలాతో దుఆ చేయవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆ మన పక్షములో పూర్తి కావడం కొరకు మనం కూడ ఆచరణాత్మకముగా ప్రయత్నించాలి. ఎన్నో విధాలుగా ప్రయత్నిస్తూ తమ స్థితుగతులను మార్చుకొనుటకు ప్రయత్నించవలెను. ఆవేదనతో మనస్పూర్తిగా దుఆచేయవలెను. అల్లాహ్ తాలా ఇందుకు మనందరికి అవకాశం కల్పించుగాకా!

ఈ దుఆ ద్వితీయ భాగములో కూడ వారిట్లు దుఆ చేసిరి. కాని ఈ దుఆ మన పక్షమున పూర్తి కాకూడదని మనం ఎల్లప్పుడు దుఆలు చేసుకోవలెను. వారిట్లు దుఆ చేసిరి. " నేనిట్లు కూడ దుఆ చేయుచున్నాను. నా జమాఅత్‌లోని ఎవరైనా ఒకరు అల్లాహ్ తఆలా దృష్టిలో, సంకల్పములో శాశ్వతంగా దుష్టుడైనచో, పవిత్రత, దైవభీతి అతని అదృష్టములో లేనిచో ఓ సర్వశక్తిమంతుడైన అల్లాహ్! నా తరపున కూడ అతణ్ణి తొలగించుము. అతని బదులు మృదు స్వభావికుడైన మరొకరిని ప్రసాదించుము. అతనిలో దైవాన్వేషణ పట్ల ఆసక్తి వుండవలెను."

(షహాదతుల్ ఖుర్ఆన్ రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 398)

అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త దృష్టిలో పడిపోయిన వ్యక్తికి ఎదురయ్యే ఇటువంటి స్థితి నుండి అల్లాహ్ తఆలా మనందరిని రక్షించుగాక! మన విశ్వాసాలను అల్లాహ్ తఆలా సదా రక్షించుటయే కాక పెంచుగాక! తమను విశ్వసించిన వారి కొరకు, వారి పక్షములో ఉన్నవారి కొరకు వారు (అ) చేసిన దుఆలను పొందువారమగుదుము గాక!.

జల్సా విజయవంతమగుటకు, అన్ని రకాల దుష్టత్వముల నుండి రక్షించబడుటకు కూడ ఈ రోజులలో ప్రత్యేకముగా దుఆలు చేయండి. చాలా జాగ్రత్తగా వుండండి. చుట్టు ప్రక్కలను గమనించండి. అల్లాహ్ తఆలా ప్రతి దుష్టుని దుష్టత్వము నుండి, ప్రతి ఈర్ష్యపరుడి ఈర్ష్య నుండి మనందరిని రక్షించుగాక!. (ఆమీన్).

## పుత్రికోత్సాహం

దివి: 28 మే, 2019 నాడు గౌ॥ యాకూబ్ పాషా , జమాఅత్ అహ్మదియ్య రవినగర్, జిల్లా వరంగల్ గారికి అల్లాహ్ తాలా కూతురును అనుగ్రహించెను. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఆ కూతురుకు **హానియా యాకూబ్** అని నామకరణం చేశారు. ఈ చిన్నారి వఖ్ఫే నౌ తహ్‌రీక్‌లో చేర్చబడింది. ఈ చిన్నారి ఆయురా రోగ్యముల కోసం, స్వచ్ఛమైన సేవకురాలిగా తీర్చిదిద్దడం కోసం బదర్ పాఠకులను దుఆలు చేయగలరని విన్నవించడం జరుగుతుంది.

(ముహమ్మద్ జావేద్ అహ్మద్, బదర్ వార పత్రిక సంచాలకులు)






# ఈదుల్ ఫితర్ ప్రసంగము

తనకు సంతోషములు కలుగాలని, పదే పదే కలుగాలని మానవునికి చాలా కోరిక ఉంటుంది. పండుగ అర్థం కూడ సంతోషం పదే పదే రావడం. ఇమామ్ రాఘిబ్ ఇలా వ్రాసారు. అల్ ఈద్ అనగా పదే పదే తిరిగి వచ్చు ఆనందం. మరల ఇట్లు వ్రాసినారు. ధర్మశాస్త్రములో మాత్రము ఆ పదం ఫితర్ దినము మరియు బక్రీద్ రోజును గూర్చి ప్రత్యేకించి ఉచ్చరించడం జరుగుతుంది. ఎందుకనగా ధర్మశాస్త్రము ప్రకారము ఆ రోజులనే పండుగ రోజులుగా నిర్ణయించడం జరిగింది.

మానవునికి వివాహం జరుగుతున్నప్పుడు అతడు చాలా ఆనందించును. సంతానం కల్గినప్పుడు ఇంకా ఎక్కువగా ఆనందిస్తుంటాడు. ఎందుకనగా వివాహం తరువాత ఒక నూతన ఆత్మ వచ్చి అతనిని చేరుతుంది. జమాఅత్‌లో కూడ ఒకరు పెరుగుతారు. ప్రపంచములో ఏర్పాటు చేయు సమావేశాలన్ని ఆనందాన్ని పొందడం కొరకే ఏర్పాటు చేయడం జరుగుతుంది. అనేక మంది ప్రజలు ఒక ప్రత్యేక కార్యక్రమములో పాల్గొని సంతోషమును వ్యక్తపర్చడం కోసమే ఏకమవు తుంటారు. సంతోషం పొందడం కొరకు ప్రపంచములో నేటికి ఈ విధానమే కొనసాగుతుంది.

వివాహ వేడుక సమయంలో ఎంత ఎక్కువ మంది హాజరైతారో అంతే ఎక్కువ సంతోషం కల్గుతుంది. కావున బాధను వ్యక్త పర్చడం కోసం ఏకాంతంను, సంతోషంను పంచుకోవడం కోసం ప్రజలు గుమి కూడడంను ఇష్టపడుతుంటారు. ఒకరికి సంతోషం కల్గినప్పుడు ఇతరులను కలవాలని, సంతోషంను పంచుకోవాలనే గుణాన్ని అల్లాహ్‌తాలా మానవుని స్వభావంలోనే సృష్టించాడు.

ప్రపంచము ఎన్నో చిన్న పండుగలను చూసింది. హజ్రత్ మూసా అలైహిస్సలాం సమయంలో కూడ పండుగ జరిగింది, హజ్రత్ దావూద్ అలైహిస్సలాం సమయంలో కూడ పండుగ జరిగింది. హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం సమయంలో కూడ పండుగ జరిగింది. మొత్తానికి ప్రవక్తలందరి కాలములలో పండుగలు జరుగాయి. కాని ఈ పండుగలన్ని కేవలం ఆ ప్రవక్తలు అవతరించిన ప్రాంతాలలో లేదా ఆయా జాతులలో మాత్రమే జరిగాయి. అందుకే ఇవన్నియు చిన్న చిన్న పండుగలు.

హుజూర్ (స) ఆధ్యాత్మిక ఖజానాలను కూడ ఇంటింటికి తిరిగి పంచిపెట్టిరి, ప్రాపంచిక సంపదను కూడ ఇంటింటికి తిరిగి పంచిపెట్టిరి. పైగా ప్రళయ దినము వరకు ఇలా పంచిపెట్టుట కోసం ఆధ్యాత్మిక ఖజానాలను ఎన్నో విడిచి పెట్టి వెళ్ళిరి. కావున హుజూర్ (స) అవతరించడం నిశ్చయముగా ఒక పెద్ద పండుగగానే చెప్పుకోవచ్చును. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా మార్గదర్శనము సంపూర్ణమైనది, ధర్మశాస్త్రము సంపూర్ణమైనది. హుజూర్ (స) ఖాతమున్నబీయ్యీన్ అను గొప్ప బిరుధుతో ఈ ప్రపంచంలో అవతరింపబడిరి.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 05 జూన్ 2019 ( 05 ఎహ్‌సాన్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతులఎ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఈదుల్ ఫితర్ ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహూ నేటి నుండి వంద సంవత్సరాలకు పూర్వము పండుగ రోజు ఒక ప్రసంగాన్ని ఇచ్చారు. ఆ ప్రసంగం నేటికి కూడ చాలా ప్రాముఖ్యతను కల్గి యున్నది. కావున ఆ ప్రసంగం నుండి ప్రయోజనం పొందుతూ నేటి పండుగ నుద్ధేశించి మీ ముందు ప్రసంగించదలిచాను.

తనకు సంతోషములు కలుగాలని, పదే పదే కలుగాలని మానవునికి చాలా కోరిక ఉంటుంది. పండుగ అర్థం కూడ సంతోషం పదే పదే రావడం. ఇమామ్ రాఘిబ్ ఇలా వ్రాసారు. అల్ ఈద్ అనగా పదే పదే తిరిగి వచ్చు ఆనందం. మరల ఇట్లు వ్రాసినారు. ధర్మశాస్త్రములో మాత్రము ఆ పదం ఫితర్ దినము మరియు బక్రీద్ రోజును గూర్చి ప్రత్యేకించి ఉచ్చరించడం జరుగుతుంది. ఎందుకనగా ధర్మశాస్త్రము ప్రకారము ఆ రోజులనే పండుగ రోజులుగా నిర్ణయించడం జరిగింది. సంతోషం కొరకు పదే పదే వచ్చు రోజులు కూడ ఇవే. (ముఫ్రదాత్ ఇమామ్ రాఘిబ్, ఔద్ అనే పద భావం)

పండుగ అనగా నేమిటి? సంతోషం అనగా నేమిటి? అనే విషయాలను ప్రస్తావిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా తెల్పినారు. ఈ విషయాన్ని మనం పరీక్షించి చూసినచో సంతోషం అనునది సామూహిక పు చిహ్నమని, ఏకమవు రోజని. ప్రోగు కావడమని తెలుస్తుంది. ప్రపంచములో ఉన్న ఆనందాలన్ని ఏకమవడంపైనే ఆధారపడి యున్నవి. సాధారణముగా సమాజంలో నివసించుచున్నప్పుడు అందరు ఏకమైనప్పుడే మానవులకు నిజమైన ఆనందం కల్గుతుంది. అందుకోసం చాలా తయారీలు చేసుకుంటారు, ప్రజలను ఆహ్వానించుకుంటారు. మానవునికి వివాహం జరుగుతున్నప్పుడు అతడు చాలా ఆనందించును. సంతానం కల్గినప్పుడు ఇంకా ఎక్కువగా ఆనందిస్తుంటాడు. ఎందుకనగా వివాహం తరువాత ఒక నూతన ఆత్మ వచ్చి అతనిని చేరుతుంది. జమాఅత్‌లో కూడ ఒకరు పెరుగుతారు. ప్రపంచములో ఏర్పాటు చేయు సమావేశాలన్ని ఆనందాన్ని పొందడం కొరకే ఏర్పాటు చేయడం జరుగుతుంది. అనేక మంది ప్రజలు ఒక ప్రత్యేక కార్యక్రమములో పాల్గొని సంతోషమును వ్యక్తపర్చడం కోసమే ఏకమవు తుంటారు. సంతోషం పొందడం కొరకు ప్రపంచములో నేటికి ఈ విధానమే కొనసాగుతుంది. మరి కొందరు జాతరలకు వెళ్ళుతుంటారు. వారు జాతరలకు కేవలం ఆనందం పొందడం కొరకే వెళ్ళుతుంటారు. అంతేగాని ఎవరైన సంతోష సమయంలో దాక్కోవడంను, ఇతరుల వద్ద వెళ్ళి కూర్చోకుండా ఒంటిరిగా కూర్చోవడం, అడువులకు వెళ్ళడం వంటి వాటిని చూసి ఉండరు. అలా ఎందుకు చేస్తున్నావు అని అతనిని అడిగినచో నేను సంతోషం కొరకు అలా చేస్తున్నాను అని తెల్పినట్లు ఎక్కెడన ఉన్నారా?. ఈ రోజు పండుగ రోజు. ఏ దేశంలోను, ఏ ప్రాంతంలోను, ఏ జాతిలోను ఇలాంటి సంతోష సమయాలు, పండుగ రోజులు ఉండవు. ప్రజలు సంతోషాన్ని వ్యక్తపర్చుటకు, పండుగ చేసుకొనుటకు ఇతరుల నుండి తప్పించుకొని తిరుగడం, పారిపోవడం వంటివి చేయరు. అన్ని జాతుల పండుగలలో ప్రజలు ఏకమై సంతోషాలను పంచుకుంటారు. కాని ఎవరైతే తమ బాధను, దు:ఖాన్ని పెంచుకోవాలని చూస్తుంటారో వారు మాత్రం ఇతరుల నుండి తప్పించుకొని తిరుగుతుంటారు. మనోవ్యాధికి గురైన వారి పరిస్థితి కూడ ఇలా ఉండడానే

మనం చూస్తుంటాము. ఎవరైతే తమ బాధలను, దు:ఖాలను దూరం చేసుకోవాలని భావిస్తారో వారు ప్రజలతో కలసిపోతుంటారు, సమావేశాలలో పాల్గొంటారు. మనో వ్యాధికి గురైన రోగికి డాక్టర్ కూడ సమాజంలో అందరితో కలిసి ఉండుము, ఇతరులతో ముచ్చటించుము, ఇతరుల వద్ద కూర్చొనుము అని సలహాలు ఇస్తుంటారు. కావున బాధలను పెంచుకొనువారు ఒంటరిగా ఉంటారు, ఇంట్లో ఉన్నప్పుడు కూడ ఒంటరిగానే ఉంటారు, బయటికి వెళ్ళినప్పుడు కూడ ఇతరులకు దూరముగా ఒంటరిగానే కూర్చుంటారు. మొత్తానికి ఇలాంటి వారు ఒంటరి తనాన్ని ఇష్టపడుతుంటారు. వారి ఇంట్లో ఎవరికైన ఏదైన జబ్బు వచ్చినను, లేదా ఎవరైన మరణించినను ప్రజలు సానుభూతి చూపించుటకు వారి వద్దకు వెళ్ళినప్పుడు బాధతో ఉన్నవారు, దు:ఖములో ఉన్నవారు నన్ను ఒంటరిగా వదిలివేయుము, నా దగ్గరి నుండి దూరంగా వెళ్ళిపొమ్ము అని అంటూ ఉంటారు తన బాధను వెళ్ళబుచ్చు కొనుటకు అతనికి ఏకాంతం అనువైన అవకాశం. అతడు తన గుండె భారమును చాలా తెలికగా దూరం చేసుకోగలడు. సాధరణముగా మానవులలో అనేక స్వభావాలు గలవారు ఉంటారు. ఇతరుల ముందు వారి బాధను ప్రదర్శించుటకు ఇష్టపడని వారు, ఏకాంతంలో తమ బాధను కరుగ దీసుకోవాలని చూస్తుంటారు, లేదా అతి సమీపుల వద్ద బాధను తీర్చుకుంటారు. అంతేగాని ఎక్కువ మంది ఏకమవడంను ఇష్టపడరు. కాని ఎవరికైన కొడుకు జన్మించినచో ప్రజలు అతని ఇంటికి వెళ్ళినచో మీరు వెళ్ళిపోండి, నన్ను ఒంటరిగా వదిలి పెట్టడం, ఇలా మీరు అందరు ఒక్కసారిగా ఏకమవడం వలన నాలో గుబులు పుడుతుంది అని అనడంను ఎక్కడ చూసి ఉండరు. పైగా అతడు స్వయముగా ప్రజలను పిలుస్తూ తన ఇంట్లో ఏకం చేసుకొనును. ఎంత ఎక్కువ మంది వస్తే అంత ఎక్కువ సంతోషంను వారు జరుపుకుంటారు. అతడు అందరితో సంతోషముగా కలియును.

అదే విధముగా వివాహ వేడుక సమయంలో ఎంత ఎక్కువ మంది హాజరైతారో అంతే ఎక్కువ సంతోషం కల్గుతుంది. కావున బాధను వ్యక్త పర్చడం కోసం ఏకాంతంను, సంతోషంను పంచుకోవడం కోసం ప్రజలు గుమి కూడడంను ఇష్టపడుతుంటారు. ఒకరికి సంతోషం కల్గినప్పుడు ఇతరులను కలవాలని, సంతోషంను పంచుకోవాలనే గుణాన్ని అల్లాహ్‌తాలా మానవుని స్వభావంలోనే సృష్టించాడు. ప్రపంచ పరంగా చూసినచో వారి షరతులను అంగీకరించాలని కొందరు దర్నాలు, ర్యాలీలు తీయడంను నేడు మనం చూస్తుంటాము. వాటిని కూడ వారు తమ బాధలను దూరం చేసుకోవడం కోసమే నిర్వహించుకుంటారు. మరి కొన్ని చోట్ల వారి ఆనందం కోసం ర్యాలీలు నిర్వహిస్తుంటారు. వారి ఉద్దేశం కూడ ఒకటే, అది సమస్యలు తీరిపోయి సంతోషం దక్కడం. కావున సంతోషం మరియు సమావేశాలు ఒకటిని విడిచి మరొకటి ఉండలేవు. ఇస్లాం స్వాభావిక ధర్మమైనందున అది పండుగ సందర్భమును సంతోషకరమైన సందర్భముగా పేర్కొనడం జరిగింది. ముసల్మానులను ఏకమవ్వాలని ఆదేశించడం జరిగింది. కేవలం ఒకే ప్రాంతానికి చెందినవారిని కాకుండా ఆ నగరవాసులందరిని ఒకే ప్రార్థన మందిరంలో ఏకం కావాలని, పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆదేశించింది. ఈ కోణంలో చూసినచో పండుగ అనేది సంతోషంను పంచుకునే సందర్భము అని, ప్రజలందరు ఏకమయ్యే రోజు అని మనకు ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది. ఎక్కువ ప్రజలు పాల్గొన్నప్పుడే ఎక్కువ సంతోషం కల్గుతుంది. ప్రజలు అధికముగా ఏకమయ్యే ఆచారం ఎప్పుడు ప్రారంభమైనది. ఎప్పుడు అన్నింటి కన్న పెద్ద పండుగ జరుపుకోవడం జరిగింది?. అది ఎప్పుడు జరిగినదనగా!నొక ప్రియమైన మానవుడు ప్రపంచం మొత్తానికి ఖుల్ యా అయ్యుహ న్నాసు ఇన్నీ రసూలుల్లాహి ఇలైకుం జమీఅన్ (ఆరాఫ్: 159) అని ప్రకటించినప్పుడు. అనగా ఓ మానవులారా! నిశ్చయముగా మీ అందరి కొరకు నేను దైవ సందేశ హరుడిని.

ప్రపంచము ఎన్నో చిన్న పండుగలను చూసింది. హజ్రత్ మూసా అలైహిస్సలాం సమయంలో కూడ పండుగ జరిగింది, హజ్రత్ దావూద్ అలైహిస్సలాం సమయంలో కూడ పండుగ జరిగింది. హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం సమయంలో కూడ పండుగ జరిగింది. మొత్తానికి ప్రవక్తలందరి కాలములలో పండుగలు జరుగాయి. కాని ఈ పండుగలన్ని కేవలం ఆ ప్రవక్తలు అవతరించిన ప్రాంతాలలో లేదా ఆయా జాతులలో మాత్రమే జరిగాయి. అందుకే ఇవన్నియు చిన్న చిన్న పండుగలు. కాని ఒకవేళ హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం సమయం నుండి నేటి వరకు ఒకవేళ ఏదేని పెద్ద ఎత్తున పండుగ జరిగినచో అది కేవలం నీవు నీ ద్వారా ప్రపంచమంతటిని ఒకే చోట ఏకం చేయమని అల్లాహ్ అతని ప్రియమైన దాసున్ని ఆదేశించి నప్పుడు మాత్రమే. అల్లాహ్ తాలా తన వాక్యానము ద్వారా ప్రపంచమంతటిని ఒకే చోట ఏకం చేయమని చేసిన ఆదేశమే అతి పెద్ద పండుగగా చెప్పుకో వచ్చును. తన ప్రియమన దాసుని ద్వారా ఇలా ఆదేశించడం జరిగింది. ప్రపంచ మంతటిని వారి చేతి సంజ్ఞతో ఏకమవమని ఆదేశించడం జరిగింది. ఆ ఆదేశంలో ఒక ప్రాంతమని, ఒక జాతి అని, ఒక దేశమని ఎక్కడ నిబంధన పెట్టలేదు. వారు మిసర్‌కు చెందిన వారైనను, చైనాకు చెందిన వారైనను, ఈరాన్‌కు చెందినవారైనను, అరబ్‌కు చెందిన వారైనను, యూరప్‌కు చెందిన వారైనను, అమెరికాకు చెందిన వారైనను, ఇతర చిన్న చిన్న దీవులకు చెందిన వారైనను అందరు ఏకం కావచ్చును. ఎందుకనగా ఇప్పుడు నేను నా ముత్యాలను పందుల ముందు పడవేయను, ఇప్పుడు నేను నా రొట్టె ముక్కలను కుక్కల ముందు పడవేయను అని ఎవరు అనలేరు. మసీహ్ కాలంలో కూడ పండుగ చేసుకోవడం జరిగింది. కాని ఆ పండుగ కేవలం వారి జాతి వారకే చేసుకోవడం జరిగింది. ఒకవేళ వారు ఇతర జాతులకు భోజనం తినిపించినచో వారికి ఎవరు ఎలా భుజించేవారు?, వారి పండుగ ఎలా జరిగేది?. అందుకోసమే మసీహ్ అలైహిస్సలాం నేను ఇస్రాయీలీ సంతతికి చెందిన తప్పిపోయిన గొర్రెల కోసం మాత్రమే వచ్చాను తప్ప ఇతరుల కొరకు కాదు అని ప్రకటించిరి. కావున వారు అవతరించడం వలన కేవలం బనీ ఇస్రాయీలీలు మాత్రమే పండుగ చేసుకున్నారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవవతరింపజేసినప్పుడు అల్లాహ్ తాలా వారికి ఎన్ని నిల్వలను అనగ్రహించారనగా ఎంత ఖర్చు చేసినను అవి తరిగిపోనివి. అందుకోసమే అల్లాహ్ తాలా హుజూర్ (స) నిన్ను ఏమి అడిగనను ఇచ్చివేయుము, అంతేగాకా ప్రపంచానికి కూడ ఏమి ఏమి కావలెనో వారిని పిలిచి అడిగి మరి ఇచ్చివెయుము అని తెలిపెను. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. వ అమ్మా బి నెఅమతిక ఫహద్దిస్ (అజ్జుహా: 12) అనగా నీవు ప్రజల ముందు దేవుని అనుగ్రహములను గూర్చి ప్రస్తావించుము, తద్వారా వారు కూడ ఆయా అనుగ్రహముల నుండి ప్రయోజనం పొందెదరు. ఒక మహిళ తనకు దానం చేయమని యాచించగా మసీహ్ అలైహిస్సలాం నేను నా యువకుల రొట్టెలను కుక్కలకు వేయడంను సరికాదని భావిస్తున్నాను అని తెలిపెను. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తాలా మాత్రము నిన్ను ఎవరు ఏది యాచించినను వారికి ఇచ్చివేయుము అని ఆదేశించడం జరిగింది. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను వ అమ్మా సాఇలా ఫలా తన్‌హర్. (అజ్జుహా:11) అనగా యాచకులను నీవు దూషించకుము. వారికి తప్పకుండా కొంత దానము చేయుము. ముందుగా తెల్పినట్లుగా వ అమ్మా బినెఅమతి ఫహద్దిస్ (అజ్జుహా:12) ప్రజలను పిలిచి మరి వారి అవసరాలను తీర్చుము. అల్లాహ్ తాలా నాకు ఈ అనుగ్రహాలను ఇవ్వడం జరిగింది. మీరు కూడ ఇందులో నుండి భాగమును పొందండి అని ప్రకటన చేయుము అని తెలుపడం జరిగింది.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతర ప్రవక్తలపై ఇలాంటి ప్రాముఖ్యతలు గలవు. గత ప్రవక్తల కాలంలో ఒకవేళ వారి వద్దకు ఎవరైన వచ్చి యాచించినచో, మా వద్ద ఉన్నది కేవలం మా జాతి వారి కొరకు మాత్రమే, ఇతరులకు ఇవ్వడానికి ఏమి లేదు అని సమాధానమిచ్చేవారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అనుగ్రహించిన ఖజానాలను గూర్చి తెల్పుచూ యాచకులను దూషించక పోవడమే గాకుండా వారి ఇంటికి వెళ్ళి వారికి కావలసింది ఇచ్చివేయుము అని ఆదేశించడం జరిగింది. కావున హుజూర్ (స) ఆధ్యాత్మిక ఖజానాలను కూడ ఇంటింటికి తిరిగి పంచిపెట్టిరి, ప్రాపంచిక సంపదను కూడ ఇంటింటికి తిరిగి పంచిపెట్టిరి. పైగా ప్రళయ దినము వరకు ఇలా పంచిపెట్టుట కోసం ఆధ్యాత్మిక ఖజానాలను ఎన్నో విడిచి పెట్టి వెళ్ళిరి. కావున హుజూర్ (స) అవతరించడం నిశ్చయముగా ఒక పెద్ద పండుగగానే చెప్పుకోవచ్చును. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా మార్గదర్శనము సంపూర్ణమైనది, ధర్మశాస్త్రము సంపూర్ణమైనది. హుజూర్ (స) ఖాతమున్నబీయ్యీన్ అను గొప్ప బిరుధుతో ఈ ప్రపంచంలో అవతరింపబడిరి. (రాబోవు సంచికలో చదువుము).

(2వ పేజి తరువాత) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు నిదర్శనము చూపుమని వారు దుఆ చేసిరి. ఆ దుఆ తర్వాత అక్కడ మేఘములు చేరడం మొదలయ్యెను. ఎంత భారీ వర్షము కురిసీనదనగా నలు వైపుల నీరు చేరినది. కొద్ది సమయము తర్వాత ప్రజలు అబ్బుస్సలాం గారి వద్దకు వచ్చి అహ్మదియ్య జమాఅత్ సత్యమైన, దైవ జమాఅత్ అని మాకు తెలిసినదని అనిరి. ఈ విధముగా గ్రామము మొత్తము అహ్మదియ్యత్‌లో చేరెను.

చూడండి అల్లాహ్ తాలా ఏ విధంగా ప్రజలకు నిదర్శనం చూపిస్తున్నాడు అన్ని చోట్ల నిదర్శనం చూపించవలసిన అవసరం లేదు, కాని అచటి ప్రజల నిర్మలమైన తత్వం వలన వారికి మార్గదర్శంను చూపించదల్చాడు కావున అందుకే అచట నిదర్శనం బహిర్గతమైనది.

మన ఒక ఘూనా మాబల్లిఘ్ యూసుఫ్ ఎడ్‌వసాయి స్థానిక మిష్నరి గారుండిరి. వారు మృతి చెందినారు. తన ఒక సంఘటన ఇట్లు వ్రాసిరి. లాంబూవా అను ఒక ప్రాంతము మన దాయి ఇలల్లాహ్ అబ్దుల్లాహ్ గారు ప్రాంతీయ ప్రజలకు ప్రచారము చేయుచుండిరి. ప్రచారము మధ్యలో ప్రజలు వర్షము కొరకు దుఆ చేయగలరని అనిరి. తాను ఇమామ్ మాహ్ది సందేశము అందించుటకు ప్రచారము చేయుచున్నందున దుఆ ఆమోదించబడి, రాత్రి వర్షము పడునని వారు ప్రకటించిరి. అల్లాహ్ కృపాను సారము అదే రాత్రి ఒంటి గంటకు భారీ వర్షము కురిసెను. ఈ దుఆ ఆమోద సంకేతమును దర్శించి ఆ ప్రాంతములో పెద్ద సంఖ్యలో ప్రజలు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

ఆయూరికోస్ట్ అమీర్ గారి నివేదిక ప్రకారము క్రొత్తగా బైఅత్ చేసిన ఫాతిమా గారిట్లు తెలిపిరి. అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తర్వాత వారికి నిజమైన సంతృప్తి, విశ్రాంతి లభించినది. నిజమైన ఇస్లాం వారికి అహ్మదియ్యత్ ద్వారా లభించినది. ఇస్లాంను అనుసరించుట సులువుగా మారెను, ఇస్లామేతర వ్యవహారాలన్ని విడనాడడం జరిగింది. ఎందుకనగా అహ్మదియ్యత్ విద్యే అసలైన ఇస్లాం విద్య. అన్ని రకాల ఇస్లామేతర వ్యవహారాలు, కష్టాలు, తలంపుల నుండి విముక్తి లభించినది. నేను తుది శ్వాస వరకు అహ్మదియ్యత్‌లో యుంటానని వారు ప్రతిజ్ఞ చేసిరి.

కావున స్వచ్ఛమైన విధానాన్ని అనుసరించాలి, కేవలం నోటితో బైఅత్ చేసినాము అనడం ఏ మాత్రం ప్రయోజనాన్ని కల్గించదు. అన్ని రకాల ఇస్లామేతర చర్యల నుండి దూరం ఉండడం, స్వచ్ఛమైన ఇస్లాం ఆచారాన్ని ఆచరించడమే అసలైన బైఅత్, నూతన అహ్మదీయులు ఏ లక్ష్యములతో అహాదియ్యత్‌ను స్వీకరిస్తూన్నారో పూరాతన అహ్మదీయులు కూడ ఒక వేళ కొన్ని సందర్భాలలో నిర్లక్ష్యం వహిస్తుంటారు. అయినను ఆ లక్ష్మంను తమలో కల్పించుకొని సాధన కొరకు కృషి చేయాలి, లేనిచో నూతన అహ్మదీయులు రాబోయే కాలంలో మీకు గురువులుగా మారవచ్చును.

ఆయూర్‌కోస్ట్ నుండి ఒక నూతన అహ్మదీ స్నేహితుడు త్యోరేఉల్ వలిసాహిబ్ ఇలా లేఖ వ్రాసిరి, బైఅత్ చేసిన పిదప వారి ఆధ్యాత్మికత అభివృద్ధి చెందింది, నమాజులలో ఇష్టం, ప్రీతి, ఆనందం కల్గుతుంది, ఆచరణలో కూడ మార్పులు వచ్చాయి, అహ్మదియ్యత్ అనగా వాస్తవమైన ఇస్లాంను ఆచరించడం సులువుగా మారింది, అంతే కాకుండ దైవ పారాయణం వలన విజ్ఞానం, వికాసం పెంపొందడం జరుగుతుంది, సుదూర ప్రాంత ప్రజలు అహ్మదీయ్యత్‌ను స్వీకరించిన పిదప వారిలో పై విధంగా మార్పులు జరుగుతున్నాయి, ఆచరణలో మార్పులు సంభవిస్తున్నాయి, అల్లాహ్, తాలాతో అనుభంధం ఏర్పడుతుంది, ఈ విషయాలనే ప్రతి అహ్మది సాధించుటకు ప్రయత్నించవలెను.

గనీకనాకరి ముబల్లిఘ్ ఇంచార్జి ఇట్లు వ్రాసిరి. ఒక మిత్రులు సిలా గారు తమ గ్రామములో మస్జిద్ నిర్మించుటకై అహ్మదియ్య జమాఅత్ నుండి సహాయము పొందుటకు మిషన్ హౌజ్ వచ్చిరి. నేను వారికి జమాఅత్‌ను పరిచయం చేసినాను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమనము గురించి తెలిపినాను. సుదీర్ఘ సంభాషణ తర్వాత వారు ఎంతో ఆనందపడి ఇట్లనిరి. మీరు మా కనులు తెరిపించిరి. ఈ సందేశము అందరికి తెల్పుటకు మీరు మా గ్రామము రాగలరని నా కోరిక. కార్యక్రమము ప్రకారము వారు ఆ గ్రామమునకు వెళ్లిరి. అల్లాహ్ కృపానుసారము గ్రామము మొత్తమే కాక సమీప ఐదు గ్రామములు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరెను.

ఈ మిత్రుడు సిలాసాబ్ గారు మరల ఇట్లనిరి, ఎప్పుడైతె నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంగారి బైఅత్ చేసితినో అప్పటి నుండీ నాలో ఒక ఆధ్యాత్మిక మార్పు కల్గినది, దీనిని పూర్వంలో నేనెప్పుడు అనుభవిచలేదు, అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అతను తన ఇద్దరు కుమారులను అంకితం చేసిరి. వారి కుమారులలో ఒకరు జామిఅ అహ్మదియ్య సీరాలియోన్‌లో చేరెను, మరొకరు రాబోయె సంవత్సరం చేరును, మరల ఇలా తెల్పిరి. సంవత్సరముల నుండి వేదుకుతున్న ఆనందం నాకు ఈ విధంగా లభించింది.

బెనైన్ తింగ్ రీజన్ మబల్లిఘ్ ఇలా తెల్పిరి చాలా క్రితం ఇచట మసీద్ నిర్మాణం జరుగుచున్నప్పుడు ఒక క్రైస్తవ ఫాదర్ ఇక్కడి నుండి ప్రయానిస్తు ఇంతటి అందమైన మసీదును చూసి పొగడడం జరిగినది. అంతేగాక ఈ మసీద్ ఎవరిది అని తెలుసుకోక అక్కడ నున్న ముఅల్లిమ్ ఇస్‌హాక్ గారు వేమందరం అహ్మదీయులం. ఈ మసీద్ అహ్మదీయులు నిర్మించుకొంటున్నారు అని తెల్పిరి. అందుకు క్రైస్తవ ఫాదర్ నేను సవాలు నగరంలో చాలా కాలం ఉన్నను అచట అహ్మదీయుల ప్రచారం కూడ విని ఉంటిని, వీరు సత్యవంతులు, మీరు చాలా మంచి మతమును స్వీకరించిరి, మీరు ఆ మతమును సక్రమముగా అనుసరించుము. అని తెలియజేసిరి, అప్పుడు మఅల్లిమ్‌గారు వారిని ఇలా ప్రశ్నించిరి. మీ దృష్టిలో వీరు సత్యవంతులైనచో మరి మీరు ఎందుకు వీరి ధర్మమును స్వీకరించుటలేదు? అందుకు ఆ ఫాదర్ అహ్మదీయ్యత్ అనగా ఇస్లాం స్వచ్ఛమైన ధర్మము, మీరు ఈ ధర్మములోనే ఉండండి నేను తప్పని పరిస్థితిలో అచట ఉన్నాను, కాని వాస్తవానికి మీరే సరైనవారు.

కొందరికి ప్రపంచ భయం ఉండదు, తప్పని పరిస్థితులు ఉండవు, అలాంటి వారి కొరకు అల్లాహ్ తాలా వారి హృదయాలను తెరుస్తాడు.

కోంగోలోని ఒక క్రైస్తవ పాద్రీ గారు అహ్మదియ్యత్‌లో ప్రవేశించిరి. వారిలో స్పష్టమైన మార్పు ఏర్పడినది. వారిట్లనిరి. నేను అనేక సంవత్సరములు పాద్రీగా పని చేసినాను. ప్రజలకు మత బోధన అందించినాను కాని అహ్మదియ్యత్‌లో లభించిన దైవ సామీప్య భావన, హృదయ సంతృప్తి ఇంతకు ముందు నాకు ఎన్నడు లభించలేదు. ఇప్పుడు అహ్మదియ్యతే నా సర్వము.

అల్‌జజాయుర్‌లోని ఒక మిత్రుడు తమ కుటుంబము అహ్మదియ్యత్‌లో చేరుట గురించి ఇట్లు వ్రాసిరి. వారి తల్లి స్వప్నములో ఇట్లు చూసిరి. ఒక సత్పురుషుడు వారి ఇంటికి వచ్చి, వారి పిల్లలకు ఇస్లాం బోధన అందించుచున్నారు. తద్వారా వారి గృహముపై సత్య స్వభావము పడెను. ఇంట్లో ఆ వ్యక్తి గూర్చి ఎంతో అభిమానము ఏర్పడినది. వారి తల్లి ఇలా వ్రాసిరి ఒక రోజు వారి కుమార్తె టీ.వీ. వీక్షించుచుండెను. వివిధ స్టేషన్లను మార్చుచుండెను. అకస్మాత్తుగా ఎమ్.టీ.ఏ. వద్ద ఆగిపోయెను. అప్పుడు నా ఫోటో చూచి నేను స్వప్నములో చూచిన వ్యక్తి వీరే అని ఆనందముతో గంతులేసిరి. అనంతరం నిర్విరామంగా ఎమ్.టీ.ఏ. వీక్షించడం మొదలు పెట్టిరి. తద్వారా నిరీక్షించబడుచున్న ఇమామ్ మహ్ది అవతరించిరని వారికి

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** **Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

తెలిసినది. ఈ విధముగా నవంబర్ 2013 లో బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి.

ముబల్లిఘ్ ఇంచార్జ్ గనికనాకరి ఇట్లు వ్రాసిరి. గనీకనాకరి రాజధాని నుండి 200 కిలోమీటర్ల దూరంలో మీవ్‌యావి అను పెద్ద గ్రామమున్నది. వరుసగా సమావేశమైనందున దైవ కృపానుసారము గ్రామము బైఅత్ చేసిన తరువాత మరల వారు ఇలా వ్రాసిరి, నాకు ఉన్నటువంటి కష్టాలు, ఇబ్బందులన్నియు అహ్మదియ్యత్‌లో చేరడం వలన సంతోషంలో మార్పు చెందినవి, ఈ చెడు పరిసరాల ప్రభావం వలన పిల్లల క్రమశిక్షణ గూర్చి కల్గిన భయం జమాఅత్ క్రమశిక్షణ మరియు జమాఅత్ పరిసరాల ప్రభావంతో దూరం అయినది, అందుకే జమాఅత్ పరిసరాలలో తమ పిల్లలను తీసుకరావడం తప్పనిసరి, క్రొత్తగా వచ్చువారు ప్రయోజనం పొందుచున్నారు, నూతన అహ్మదీయులు, పురాతన అహ్మదీయులు, అహ్మదీయులందరు గుర్తుంచుకొనవలసిన విషయం ఏమనగా జమాఅత్ యొక్క శిక్షణలో పిల్లలను పెంచినచో వారికి సరైన క్రమశిక్షణ లబిస్తుంది, అందుకు మీరు సరియైన ఉదాహరణను ప్రదర్శించినచో క్రమశిక్షణ లబింస్తుంది, మా భాదలు, ఇబ్బందులన్నియు సంతోషంగా మార్పు చెందాయి అనే వారందరు మార్పు కోసం సకల ప్రయత్నాలు చేసినవారే.

ఆ విధముగానే మనకాంగో ముబల్లిఘ్‌గారు వ్రాస్తున్నారు, బకొంగోనే రాష్ట్రపు కింజావుట్ నగరపు అహ్మదివాసి టోటుగారు ఒక స్వప్నం చూసిరి, అతను తాను నమాజు చేయు ప్రదేశమును అనగా కిబ్లాను ఇతర ప్రాంతంలో చూడడం జరిగినది. మిగిలిన వారందరు పురాతన ప్రదేశంలోనే నమాజు సల్పుచున్నారు, కాని వారు మరియు మరికొందరు వారి ఖిబ్లాను మరల్చుకొన్నారు, ఆ స్వప్నం వారికి అర్థంకాలేదు, తరువాత వారు ఇలా తెలిపిరి. క్రితం సంవత్సరం ఏదో విధంగా అక్కడి వారికి జమాఅత్ కరపత్రం లభించడంతో ఒక వ్యక్తి 260 కిలో మీటర్ల దూరం ప్రయాణంచేసి జమాఅత్ రాష్ట్ర కార్యాలయంనకు మిక్కిలి సమాచారం కొరకు చేరుకొనెను, అన్వేషణ పూర్తిగావించుకొని అతను వారి ప్రాంతమునకు తిరిగి వెళ్ళడం మరియు అతని ఆహ్వానం మేరకు ముఅల్లిమ్ గారిని పంపించడం జరిగినది. మన అల్లిమ్ గారు అచటకు చేరుకొని అసలైన ఇస్లాం భోదనను ప్రచారంచేయగా అతని బంధువులు, ఇతరులు కూడ అహ్మదియ్యత్ స్వీకరించిరి, అంతేగాక ముందే తన స్వప్నంను వినిపించిన వారందరికి ఆ స్వప్నభావం అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం స్వీకరణ అనే నిర్థారించడం జరిగినది, దిని కారణంగా మరో 70 మంది జమాఅత్‌ను స్వీకరించిరి, దాని తరువాత అక్కడ కొన్ని రోజుల వరకు ప్రచార సదస్సు ఏర్పాటు చేస్తూ, మెడికల్ క్యాంప్ నిర్వహించిరి, అచట ఒక వైద్య విధ్యార్ధి ఆ రోజే జమాఅత్‌ను స్వీకరించి మసీద్ నిర్మాణం కోసం తన ప్లాటును ఇవ్వడం జరిగినది (అల్‌హందులిల్లాహ్) బైఅత్‌ల పరంపర కొనసాగుచున్నది అక్కడి జమాఅత్ అభివృద్ది పథంలో ఉన్నది.

ఇచట ఖిబ్లా మార్పిడి ఏదైతె ఉన్నదో వాస్తవానికి ఖిబ్లా ముస్లిములందరికి ఒకటే సాధారణ ముస్లిములకు అదే ఖిబ్లా, అహ్మదియ్య ముస్లిములకు అదే ఖిబ్లా, దాని భావం ఏమనగా కేవలం బావ్యాంగా ఖిబ్లా వైపు ముఖం తిప్పడం కాదు మనస్ఫూర్తితో మార్పును కోరు కొనవలెను, కేవలం అల్లాహ్ యొక్క ఆరాధననే లక్ష్యంగా ఎంచుకొనవలెయును, కావున ఈ ఆరాధన పరిపూర్ణం కాదు హృదయాలు కూడ కేంద్రీకృతం కావలెను, నేను ఈ ఖిబ్లా వైపు ముఖమును కేవలం అల్లాహ్‌నే ప్రత్యేకంగా ఆరాధించాలి అనే భావనతోనే తిప్పాలి, దేవుని ఏకత్వం వాస్తవాన్ని గుర్తించుటకు ప్రయత్నించాలి.

ముబల్లిఘ్ ఇంచార్జ్ గనికనాకరి ఇట్లు వ్రాసిరి. గనీకనాకరి రాజధాని నుండి 200 కిలోమీటర్ల దూరంలో మీవ్‌యావి అను పెద్ద గ్రామమున్నది. వరుసగా సమావేశమైనందున దైవ కృపానుసారము గ్రామము మొత్తమే కాక ఇతర గ్రామములు కూడ అహ్మదియ్యత్‌లో ప్రవేశించినవి. ఇంత పెద్ద సంఖ్యని దృష్టియుందుంచుకొని ఇక్కడ ఒక స్థిరమైన జమాఅత్ ఏర్పాటు చేయాలని మేము భావించితిమి. జమాఅత్ వ్యవస్థ ఏర్పాటు కొరకు మేమక్కడికి చేరుకోగా సభ్యులు ముందుగానే మా కొరకు ఎదురు చూచుచుండిరి. వారిలో అక్కడి జామిఅ మస్జిద్ ఇమామ్ కూడ యుండిరి. వారు కూడ బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి. ఇక్కడ మేము ఒక స్థిరమైన జమాఅత్ ఏర్పాటు చేయదలచితిమని చెప్పగా గ్రామ సర్పంచి ఇట్లనిరి. మా ధనము, సామాగ్రి అంతయు సమర్పించుచున్నాము. ఈ పెద్ద మస్జిద్ మీది. ఇంతే కాదు గ్రామం మొత్తం మీదే. మేము అతి విలువైన ఈ బహుమానమును మా జీవితములో పొందినందున మాకు ఎంతో సంతోషము గలదు. ఇప్పుడు మా కనులు తెరుచుకున్నవి. మాకు నిజమైన ఇస్లాం స్వరూపము కనిపించినది.

కాంగో అమీర్ గారు ఇలా వ్రాసిరి, ఇక సుదూర ప్రాంతమైన లుభుతులో జమాఅత్ సందేశం ఒక పాంప్లేంట్ వలన చేరినది, పాంప్లేంట్‌పై ఇచ్చిన ఈ మేయిల్ అడ్రస్‌తో వారు కేంద్రియ జమాఅత్‌తో అనుబంధమును కల్గినారు, దాంతో ప్రాంతీయ ముబల్లిఘ్ ఇంచార్జ్ ముస్తఫా మహమూద్ సాబ్‌ను వారి వద్దకు పంపబడెను, వారు అచట మూడు నెలలు పాటు ఉండి జమాఅత్ సందేశాన్ని ఇవ్వడం జరిగినది, క్రైస్తవులతో, సున్ని ముస్లిములతో కొన్ని రోజుల వరకు ప్రశ్నలు జవాబుల సమావేశాలు కొనసాగాయి, చివరకు వారు రిపోర్టు ఇచ్చారు. అల్లాహ్ అనుగ్రహం వలన అచట జమాఅత్ ఏర్పడినది. 60 మందికి పైగా బైఅత్ చేసి జమాఅత్‌లో చేరడం జరిగినది. ఆ జమాఅత్ సభ్యులలో స్వచ్ఛత ఎంతగా అభివృద్ది చెందినదిగా జూన్ 2014లో నిర్వహించిన జల్సాకు 600 కి.మి. దూరాన్ని పడవ ద్వారా ప్రయాణించి చేరుకోవడం జరిగినది.

ఐరోపా ఖండంలో నివసించేవారికి, అభివృద్దిచెందిన దేశ ప్రజలకు 600 కిలో మీటర్ల దూరం ప్రయాణం చేయడం ఎంత కష్టతరమో తెలియదు, ఆరు గంటలలో ప్రయాణించెదరు అందురు, కాని దారులు సరిగా లేని, ప్రయాణ సాధనాలు సరిగా లేని ప్రాంతంలో ప్రయాణం చేయడం చాలా కష్టతరమే, అంతేగాక ఇచటి కాంగో ప్రాంతములో నదులు ఎక్కువగా ఉండడం వలన సరైన రహదారులు కూడ వేయలేదు, పడవల పైన ప్రయాణించవలసి ఉంటుంది 300 కిలోమీటర్ల ప్రయాణం పడవ ద్వారా, మరో 300 కిలోమీటర్ల దూరం రహదారుల వెంట ప్రయాణించడం జరిగినది. రహదారి ప్రయాణానికి అతడి వద్ద ధనం లేనందున అతని స్నేహితుని నుండి ఒక విరిగిపోయిన సైకిల్‌ను బదులు తీసుకొని ప్రయాణించడం జరిగినది. అతను చేసిన ఇంతటి కష్టతరమైన ఈ ప్రయాణాన్ని ఊహించుకోవడానికే ఐరోపా వారిని భయభ్రాంతులకు గురి చేస్తుంది, సుమారు మీ ఊహలకు కూడ అంది ఉండదు, ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసిరి, ఒక వేళ అతను ప్రయాణించిన సైకిల్ దుస్థితి చూసినచో విరిగిన ఈ సైకిల్‌తో ఇంత దూరం ఎలా ప్రయాణించాడు అనేది ఎవరికి నమ్మకం కలుగదు, ఇది కేవలం అల్లాహ్ అనుగ్రహం మాత్రమే, ఈ నూతన అహ్మదీయుల విశ్వాసాన్ని ఈ స్థాయి వరకు చేర్చుతుంది.

అదే విధంగా మన మరో ముబల్లిఘ్ గారు లుంగి నుండి ఇలా వ్రాసిరి, లుంగి రీజన్‌లో గత సంవత్సరము ఒక గ్రామ ప్రజలకు జమాఅత్ సందేశం అందించడం వలన వారు బైఅత్ చేసి జమాత్‌లో చేరుటకు సిద్దపడిరి. కాని సౌది అరబ్ దేశంలో విద్యను అభ్యసించి వచ్చిన ఒక ఇమామ్ ఆ ప్రజల వద్దకు వెళ్ళి జమాఅత్‌కు వ్యతిరేకంగా ఎన్నో విషయాలు దుష్ప్రచారం చేయడం జరిగినది. అందు వలన వారు బైఅత్ చేయుటను వ్యతిరేకించిరి. మరల ఇలా వ్రాసిరి. జల్సా సాలన సెరిలెనన్‌కు వారందరిని ఆహ్వానించడంతో పాటు ఆ ఇమామ్ గారికి ఆహ్వానం ఇవ్వడం జరిగినది. ఆ ఇమామ్ గారు జల్సాలో పాల్గొని కార్యక్రమాలన్నియు శ్రద్దతో వీక్షించెను, రెండో రోజు రాత్రి వేళ తమ ప్రాంత ప్రజలతో ముబల్లిఘ్ గారిని కల్సుకొని దేవుని సాక్షిగా చెబుతున్న జమాఅత్ అహ్మదియ్య సత్యమైనది. ఇక పై నేనెప్పుడు జమాత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేయను అంతెగాక ఏవరైతె బైఅత్ చేయదల్చుకున్నారో వారందరిని బైఅత్ చేయమని తెల్పుదును అని అందరి సమక్షంలో ప్రమాణం చేసిరి. అయితే కేవలం ప్రజల విశ్వాసాన్ని చెడగొట్టే వారు కాకుండ ఇలాంటి కొందరు సహృదయులు, సత్యప్రియులైన పండితులు కూడ ఉన్నారు.

కబాబీర్ నుండి ప్రత్యక్ష ప్రసారమగుచున్న ఎమ్.టీ.ఏ. లో మన హాఫిజ్ ముహమ్మద్ ఇటలీ గారు ఇట్లనిరి. దానిని చూచి నేను గత అరు మాసముల నుండి హృదయములో బైఅత్ చేసినాను. ఇందుకు అల్లాహ్ సాక్ష్యము. కాని నేనింత వరకు బైఅత్ ఫారమ్ నింపి పంపలేక పోయినాను. నేను ఒంటరిగా యుంటున్నాను. సత్యమును నేను గ్రహించినందున నాకు ఎంతో ఆనందము గలదు. ఇమామ్ మహ్దీ సత్యమునకు నేను కూడ ఒక

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 08 AUG 2019 Issue No. 32

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

సంకేతమును, అదెలా అనగా 2008 సం॥లో నేను మొదటి సారి అనుకోకుండా ఎమ్.టీ.ఏ. చూచితిని. అందులో పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తుల ఉపసంహరణ గురించి చర్చ జరుగుచుండెను. అప్పుడు నాకు మీ గురించి లేదా ఇమామ్ మహ్ది గురించి ఏమి తెలియదు. కార్యక్రమము నచ్చినందున క్రమంగా చూడసాగితిని. ఆ తర్వాత జిన్నాతుల వాస్తవము గురించి అల్‌హవారిల్ ముబాషిర్ కార్యక్రమము చూచినాను. ఈ కార్యక్రమము ద్వారా నేను జమాఅత్ సత్యమును అంగీకరించినాను. అనంతరం ఆ పరంపర కొనసాగినది. హజ్రత్ మసీహ్ శిలువ మరణము నుండి రక్షించబడి మృతి చెందిన విషయముపై 2013 లో ప్రసారమైన కార్యక్రమమును చూచి చాలా సంతృప్తి చెందినందున బైఅత్ చేయలేక ఉండలేకపోతిని. ఇప్పుడు ఈ కార్యక్రమము ద్వారా నేను నా బైఅత్ ప్రకటన చేయుచున్నాను.

అల్‌జజాయిర్ నుండి అబ్దుల్ హకీమ్ గారిట్లనిరి. నేను 1990 దశకంలో సివిల్ డిఫెన్స్ స్క్వాడ్‌లో చేరితిని. అప్పుడు దేశములో మతపరమైన సంస్థలు ఇస్లాం పేరున ఉగ్రవాదమును వ్యాపించుచుండెను. ప్రజలను హతమార్చి ధనమును దోచుకునేవారు. (ఇస్లాం పేరున పని చేయుచున్న అన్ని ఉగ్రవాద సంస్థల కార్యమిదే) మరల ఇలా తెల్పిరి, అలాంటి వారి నుండి ధనాన్ని కాపాడటమే మా కర్తవ్యం. మేము ఇస్లాం నుండి చాలా దూరంలో ఉంటిమి. కాని మేము ఈ దుస్థితి నుండి మార్పుకోసం అల్లాహ్ సన్నిధిలో చాలా దుఆలు చేసేవారము, ఒక ముసల్మాను తోటి ముసల్మాను సోదరుడుని చంపాలని ఎలా ఆలోచించగలడనే విషయంపై మేము చాలా ఆశ్చర్యపోయేవారము. అది కూడ జిహాద్ మరియు ఇస్లాం నామంపై. ఒక వేళ ఇమాం మహ్ది వచ్చినచో ఇలాంటి ఆదేశాన్ని ఆజ్ఞాపించునా? ముసల్మానులలో ఇన్ని బేదభావాలు, అవిశ్వాస ఫత్వాలు ఉన్నా కూడ అతని హస్తముపై ఎలా ఏకం కాగలరు? మరల ఇలా తెల్పిరి. ఒక చిరకాల మిత్రుడు అబ్బాస్ గారు అహ్మదీ అయి యుండిరి. కాని నాకా విషయము తెలియదు. వారొక సారి నాతో కలిసి వివిధ అంశముల గురించి సంభాషించిరి. నేనింతకు ముందు వినని, తెలివికనుగుణంగా నున్న, హృదయము సంతృప్తి చెందునటువంటి పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషణ వారు వినిపించిరి. ఆ స్నేహితుడు నాతో ఇలా తెల్పెను ఒక శతాబ్దం పూర్వమే అల్లాహ్ తాలా ఇమాం మహ్దిని భారతదేశంలో ప్రకటింపచేసాడు, మరియు రచన వివేక విజ్ఞాన పరమైన ఆయుధాలతో పంపడం జరిగినది. వాటి దార్వా అతను పేరు గాంచిన ఫాదర్‌లను ఓడించడం జరిగినది. నేడు వారి జమాఅత్ ఈ కార్యక్రమంపైనే ప్రయాణం కొనసాగిస్తున్నది. ఇది వినిన వెంటనే అల్లాహ్ నా దుఆను ఆలకించాడు అని నేను భావించాను. కనుక నేను తక్షణమే బైఅత్ ఫారమ్ నింపి ఈ ప్రియమైన జమాఅత్‌లో చేరినాను. కొన్ని రోజుల తర్వాత నేను స్వప్నములో ఇట్లు చూచినాను. రాత్రి చీకటిలో నేను నడుచుచున్నాను. ఒక సజ్జనుడు నా హస్తము పట్టుకొని నడుచుచున్నాడు. మేము సముద్ర తీరమున చేరు కుంటిమి. అక్కడ ఒక నావ యున్నది. అక్కడ మరో మహ వ్యక్తి నిలిచి వున్నట్లు నాకు కనిపించుచున్నాడు. వారు మా రాక కొరకే ఎదురు చూచుచున్నారని అనిపించినది. మేము ముగ్గురం అందులో కూర్చున్నాము. వీరెవరని నేను మనసులో ఊహించుకుంటాను. నన్ను వెంట తీసుకొని వచ్చిన సజ్జనుడు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను, వీరు ఇమామ్ మహ్ది మసీహ్ మౌవూద్ మిర్జా గులాం అహ్మద్ అలైహిస్సలాం అని తెలిపిరి. అనంతరం ఆ నావ ముందుకు సాగుతు ఒక పడవ వద్దకు చేరుకొనెను. వారిద్దరు నాతో ఇట్లనిరి. ఈ పడవలో ప్రవేశించుము ఈ పడవలో నున్న వారితో కలిసి పొమ్ము. వారే నీ నిజమైన కుటుంబ సభ్యులు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సాహిత్యము కూడ ఏ విధముగా హృదయములను ప్రభావితము చేయును. మరాకిష్ నివాసులు అబ్దుల్ అజీజ్ గారిట్లనిరి. నేను చరిత్ర భూగోళ శాస్త్ర కళాశాలలో ఉపన్యాసకుడను. అల్లాహ్ నన్ను అనేక అనుగ్రహములతో వరించెను. నాకు ప్రగతి కూడ లభించెను. గృహము కూడ గలదు. కాని నేను మానసిక దుర్మార్గములో యుంటూ పాపములలో నిమగ్నమై యుంటిని. తుదకు అల్లాహ్ బైఅత్ అనుగ్రహము కలిగించెను. నేను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను చదవడం మొదలు పెట్టినాను. ఇవి నా గాయములకు ఔషధము, నా ఆత్మకు చికిత్స అని గ్రహించినాను. తద్వారా ఆత్మ పవిత్రత వైపు నాకు కలత కలిగినది. అల్లాహ్ నన్ను సత్యవంతులలో పరిగణించవలెనని హుజూర్ అన్వర్‌కు వ్రాయాలని భావించినాను.

జపాన్ నుండి మన సదర్ జమాఅత్ ఇట్లు వ్రాసిరి. జమాఅత్ సభ్యులు అమరులైనందున అల్లాహ్ ఏ విధముగా కరుణించుచున్నాడు. షేఖూపూరలో అమరులైన ఖలీల్ అహ్మద్ గారి గురించి నేను ఖుత్బాలో ప్రస్తావించినాను. ఒక జాపానీ మిత్రునికి ఆరు నెలల నుండి ప్రచారము చేయుచున్నాము. నేను అహ్మదీ అగుటకు సిద్ధముగా నున్నానని వారు ఫోన్ చేసినారు. నేను వారిని మస్జిద్‌నకు పిలిపించుకొని బైఅత్ కార్యము పూర్తి చేసినాను. వారు ఈ ప్రాణ త్యాగ విషయము విని బైఅత్ చేయుటకు సంకల్పించిరి. అల్లాహ్ కృపానుసారము వారు ధన త్యాగములో కూడ చేరినారు.

యాద్గీర్ జిల్లా అమీర్ గారిట్లు వ్రాసిరి. నగరమునకు చెందిన మంజూనాథ్ హిందూ మతస్థులు వారు బి.యస్.సి. చదువుచున్నారు. వారితోటే మన ఒక యువకుడు కూడ చదువుచుండెను. ఒక రోజు నోట్స్ వ్రాసుకొనుటకు వారికి నోట్ బుక్ అవసరముండగా వారు మన యువకుని నోట్ బుక్ తీసుకొనిరి. అందులో మానవత్వము జిందాబాద్, అందరిని ప్రేమించు, ఏవ్వరిని ద్వేషించకు. అని వ్రాసి యుండెను. దానిని చదివి వారి హృదయము చాలా ప్రభావితమయ్యెను. ఇంత అశాంతి ప్రబలిన నేటి కాలములో ఇంత కంటే ప్రియమైన సందేశము వరొక్కటి లేదని వారనిరి. ఈ నినాదము వారి హృదయమును చాలా ప్రభావితము చేసెను. మరింత సమాచారము కొరకు మన జమాఅత్ యువకున్ని ప్రశ్నించిరి. వారికి జమాఅత్ సాహిత్యము అందించబడెను. క్షుణ్ణంగా చదివిన తర్వాత వారికి సంపూర్ణ సంతృప్తి కలిగినది. కనుక మార్చి 2014లో బైఅత్ చేసినారు. అహ్మదీయుల నినాదములే కాదు ఆచరణాత్మకంగా కూడ అనేక సార్లు ఈ విషయమును చెప్పినాను. కేవలము బోధనను చెప్పడంతో ప్రబావము పడదు. ఆచరణలో కూడ చూచినప్పుడే ఆకర్షణ కలుగును. కావున అహ్మదీయునిపై ఇదొక గొప్ప బాధ్యత.

ఈజిప్టు నుండి ఒక మిత్రుడు మహ్‌మూద్ గారిట్లు వ్రాసిరి. అల్లాహ్ ప్రమాణముగా! మీరు సత్యవంతులు, ప్రపంచము మొత్తం మీ అడుగుజాడలపై నడిచినచో ఎంత బాగుండును. అల్‌హందులిల్లాహ్! మా తండ్రి గారు బైఅత్ చేసినారు. తర్వాత నా సోదరుడు, తర్వాత నా తల్లి, ఆ తర్వాత నేను, నా కజిన్, నా తండ్రి గారి కజిన్ కూడ బైఅత్ చేసినారు.

మరల బూసెయిన మాబల్లిఘ్ గారు ఇలా వ్రాసిరి. గత సంవత్సరము నేను ఆచరణాత్మక సవరణల అంశంపై ప్రసంగాలు ఇచ్చితిని. అందువలన ప్రత్యేకించి ఫజర్ నమాజ్‌లో ఊహకందని విధంగా జమాత్ సభ్యుల సంఖ్య అధికమవడం జరిగినది. వాస్తవానికి ఇక్కడి ప్రాంతములో మంచు వర్షం కురవడం వలన చలి అధికంగా ఉంటుంది. కొందరు నూతన అహ్మదీయులు కూడ 40 కిలోమీటర్ల దూరాన్ని ప్రయాణించి ఫజర్ నమాజుకు హాజరు అవుతున్నారు, పర్వత ప్రాంతంలో నివసించే మరి కొందరు రహదారి కష్టంగా ఉన్నను 10 కిలోమీటర్ల దూరం ప్రయణించి స్వయంగా మరియు తోటి వారందరిని వెంట తీసుకొని నమాజకు చేరుకుంటున్నారు.

అహ్మదీయ్యత్‌లో చేరడం వలన ఎంతటి మార్పులు వస్తున్నాయి. వాతావరణం ఎంత క్లిష్టంగా ఉన్నను నమాజ్‌ల వైపు శ్రద్ధగలదు, మస్జిద్‌లను నిండువిగా చేస్తున్నారు. (రాబోవు సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz